మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# రైతు భూములన్నింటికీ ముందుగా నష్టపరిహారం చెల్లించాలి

- గ్రామ పంచాయతీలకు రాష్ట్రం ఇవ్వాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలి
- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

**మక్తల్ టౌన్, మార్చి 22 ప్రభాతవార్త :** కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని హడావిడిగా పనులను చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల భూములకు నష్ట పరిహారం చెల్లించకుండా పనులు ఎలా చేపడుతారని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతు భూములన్నింటికీ ముందుగా నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. విలువైన భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం చెల్లించకుండా పనులు చేపటం ఎక్కడి న్యాయమని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కమిషన్ల కోసం కక్కుర్తి పడి పనులు చేపట్టడమే కాంగ్రెస్ అన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంత ఉట్టిదేనని అని అన్నారు. సరైనా నిధులు కేటాయించకుండా మాటల మీద లెక్కలు చూపించారని అన్నారు. గత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి మక్తల్ నారాయణపేట రోడ్డుకు 210 కోట్లతో నాలుగు లైన్లరోడ్డు వేస్తున్నామని శంకుస్థాపన చేశారని అన్నారు. శంకుస్థాపన చేసి మూడు నెలలు దాటిన ఇప్పటికీ పనులు ప్రారంభించలేదని ఎప్పుడు పనులు చేపడతారో వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ప్రపోజల్ కాపీలను చూపించి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారనిఆయన ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలు పట్టని కాంగ్రెస్ కమిషన్ల కోసం కక్కుర్తి పడి పనిచేస్తుందని అన్నారు. స్థానిక మంత్రి సమస్యలను పట్టించుకోవడంలేదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 101 గురుకులాలను ఏర్పాటు చేసిందని ఆయన గుర్తు చేశారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాల్సిన ప్రభుత్వంయంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అంటూ 25 ఎకరాల్లో నియోజకవర్గానికి ఒకపాఠశాల నిర్మిస్తా మని హడావిడి చేశారే తప్ప ఎక్కడ రూపాయి కేటాయించ లేదని అన్నారు. గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు తప్ప రాష్ట్ర ప్రభుత్వం నయా పైసా ఇవ్వలేదని అన్నారు. గ్రామ పంచాయతీలకు ఇవ్వాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిని విస్మరిస్తోందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అభివృద్ధి పై దృష్టి సారించాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి సూచించారు. ఈ విలేఖరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహ గౌడ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చిన్న హన్మంతు, నాయకులు అన్వర్ హుస్సేన్, మన్నాన్ ,చందాపూర్ అశోక్ కుమార్ గౌడ్, ఈశ్వర్ యాదవ్, జట్ల సాగర్ టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్ల గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే



నూతన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభస్తున్న ఎమ్మెల్యే

**గద్వాల మార్చి22, ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్ల డబల్ బెడ్ రూమ్ ఇంటిని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు. 24వ వార్డ్ చెందిన లబ్ధిదారులు గౌసియాబి ఇంటి నూతన గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా నూతన గృహ ప్రవేశాన్ని చేసిన లబ్ధిదారులకు హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి అనితెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాంత అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. అనంతరం డబల్ బెదురూమ్ ఇళ్లలో నివాసం ఉంటున్న వారిని పలకరించి సౌకర్యాల గురించి, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్ బాబర్ మాజీ కౌన్సిలర్స్ మురళి, శ్రీను ముదిరాజ్, తుమ్మల నరసింహులు యాదవ్, నాయకులు సుదర్శన్, వెంకటేశ్వర్‌రెడ్డి, సంఘాల నరసింహులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ కేటాయింపుల్లో పాలమూరు ప్రాజెక్టులపై సీఎం వివక్ష

- రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు తీవ్ర అన్యాయం
- బిఆర్ఎస్ పార్టీ గద్వాల ఇంఛార్జ్ బాసు హనుమంతు నాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న బాసు హనుమంతు నాయుడు

**గద్వాల మార్చి 22, ప్రభాతవార్త:** పాలమూరు బిడ్డ సీఎంగా ఉండి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ కేటాయింపుల్లో పాలమూరు ప్రాజెక్టులపై వివక్ష చూపారని, ఈ బడ్జెట్‌లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు మండిపడ్డారు. జిల్లా కేంద్రంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై, కాంగ్రెస్ ప్రభుత్వపాలనపై మండిపడ్డారు.పాలమూరు ఉమ్మడి జిల్లాలో పెండింగ్‌లో ప్రాజెక్టులను మరిచారని, సాగునీటి రంగానికి ఇచ్చిన రూ.22,615 కోట్లు కేవలం పాత బకాయిలకే సరిపోతాయని, కొత్త ఆయకట్టుకు నీరు అందించే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026 బడ్జెట్ అంకెల గారడీ తప్పా ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని,దళితులు,బీసీలు,ఎస్సీ,ఎస్టీలు,మైనారిటీలకు ఈ బడ్జెట్ న్యాయం చేయలేదన్నారు. బడుగు బలహీన వర్గాల హక్కులను కాల రాసిన బడ్జెట్ అని,ఇది ఒకవైపు 42 రాజకీయ రిజర్వేషన్ల విషయంలో మోస పూరితంగా ఉందన్నారు. మరోవైపు బడ్జెట్ కేటాయింపుల్లో కూడా బీసీలను తీవ్రంగా మోసం చేశారని, బడ్జెట్‌లో బీసీలకు కేవలం ..12,511 కోట్లు మాత్రమే కేటాయించడం త్రివ ద్రోహం అని, ప్రతి సంవత్సరం ..20 వేల కోట్లు ఇస్తామని చెప్పి,మూడు బడ్జెట్ లో కలిపి కేవలం ..33,116 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. బీసీలను ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూస్తున్నారని తక్షణమే బీసీలకు ..50 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వార్షిక బడ్జెట్ అంతా పచ్చి అబద్దాల పుట్ట అన్నారు. ఉమ్మడి పాలమూరుతో పాటు గద్వాల నియోజకవర్గానికి బడ్జెట్ తీవ్ర నిరాశ మిగిల్చిందన్నారు.రూ.3.24 లక్షల కోట్ల భారీ బడ్జెట్ అని గొప్పలు చెప్పుకుంటున్నారే తప్పా క్షేత్రస్థాయిలో రైతులు,పేదలకు పైసా ప్రయోజనం లేదని, బడ్జెట్ మొత్తం ముఖ్యమంత్రి ప్రయోజనాల కోసమే అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాకు ఉపయోగపడే నెట్టెంపాడు,బీమా,జూరాల ప్రాజెక్టు పెండింగ్ పనులకు, కాల్వల ఆధునీకరణకు బడ్జెట్లో పైసా కేటాయించలేదన్నారు. ఎకరాకు రూ.15వేలు రైతు భరోసా ఇస్తామని ఓట్లు వేయించుకొని ఇప్పుడు బడ్జెట్లో కేవలం రూ.18వేలకోట్లు కేటాయించడం రైతులను దగా చేయడమే అన్నారు. ఈ నిధులు రాష్ట్రంలోని రైతులందరికీ పెట్టుబడి సహాయం అందించడానికి ఏ మూలకు సరిపోవని, ఈ బడ్జెట్ రైతాంగాన్ని నట్టేట ముంచిందన్నారు. మిగిలిపోయి నా రూ.13వేల కోట్ల నిధుల గురించి బడ్జెట్లో స్పష్టత లేకపోవడం దారుణమైన విషయమన్నారు. తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం రెండో విడుత నిధుల గురించి బడ్జెట్లో ప్రస్తావన లేకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విశ్వసనీయత, విజన్ లేదన్నారు. బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలబెడితే,కాంగ్రెస్ పాలనలో తెలంగాణను -మిగతా3లో..

# యాసంగి సీజన్‌కు రైతు భరోసా నిధులు విడుదల చేసిన సిఎం

- సిద్ధిపేట జిల్లాలో నర్మెట్టలో రైతు భరోసా మొదటి విడత విడుదల
- విసి యూనిట్ ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాలో 48 రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారం వీక్షణ



సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని ప్రత్యక్షంగా రైతు వేదికలో ప్రసారం చేస్తున్న దృశ్యం

**దేవరకద్ర, మార్చి 22 ప్రభాతవార్త:** రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి సి. ఎం రేవంత్ రెడ్డి అన్నారు.ఆదివారం సిద్ది పేట జిల్లాలో నంగునూరు మండలం నర్మెట్టలో కొత్తగా నిర్మించిన ఆయిల్ ఫాం ప్యాక్టరీ సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో యాసంగి సీజన్ కు పెట్టుబడి సాయంగా రైతు భరోసా నిధులు మంత్రులతో కలిసి విడుదల చేశారు. రాష్ట్రంలో 70 లక్షల మంది రైతులకు రూ.9 వేలకోట్లు విడతలు వారీగా రైతుల ఖాతాల్లో 45 రోజుల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. ఆదివారం మొదటి విడత 3590 కోట్ల రైతు భరోసా విడుదల చేసినట్లు తెలిపారు. రైతులు పంట మార్పిడి చేయాలని కూరగాయలు,జొన్నలు తదితర పంటలు పండించాలని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 48 రైతు వేదికల్లో రైతు భరోసా నిధులు విడుదల కార్యక్రమం ను ప్రత్యక్షంగా వి.సి.యూనిట్ ద్వారా రైతులు వీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రైతు భరోసా పథకం ద్వారా ఆర్థిక సాయం అందించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, దేవరకద్ర ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పించేలా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని రైతులు తెలిపారు.



శ్రీసీతారాముల కళ్యాణోత్సవ కరపత్రాలు విడుదల చేస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి

# శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవ కరపత్రం విడుదల

**నారాయణపేట, మార్చి 22 ప్రభాతవార్త:** నారాయణ పేట జిల్లా ఉట్కూర్ మండలంలోని ఈ నెల 27వ తేదీన పాతపేట ఆంజనేయ స్వామి దేవాలయంలో జరగనున్న శ్రీశ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కరపత్రాన్ని మంత్రి డా.వాకిటి శ్రీహరి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్సవాన్నిఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్కూర్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్‌రెడ్డి, మాజీజడ్పిటిసి ప్రకాష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి నారాయణ రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎల్కోటి జనార్దన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శివరామరాజు,వార్డు మెంబర్ సువర్ణ రవికుమార్,ఉత్సవ కమిటీ అధ్యక్షులు మల్లెపల్లిఅశోక్,ముద్దంరాము, పాతపేటవీధి పెద్దలు పాల్గొన్నారు.

# నేటి నుంచి మినీ సరస్ మేళా

**ఈనెల 29 వరకు జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో నిర్వహణ**

**మహబూబ్‌నగర్, మార్చి 22 ప్రభాతవార్త:** మన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని గ్రామీణాభివృద్ధి సంస్థ ల ఆధ్వర్యంలో, నాబార్డ్ వారి సౌజన్యంతో మినీ సరస్ మేళా మార్చి 23 నుండి మార్చి 29 వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి నర్సింహులు ఒక ప్రకటనలో తెలిపారు. నేటి ఉదయం 11 గం: లకు జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా జిల్లా కేంద్రం శిల్పారామం, మినీ ట్యాంక్ బండ్ మహబూబ్ నగర్ నందు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శనలో ఉమ్మడి జిల్లా డ్వాక్రా మహిళలు తయారు చేసిన అద్భుతమైన ఉత్పత్తులు కొలువుదీరనున్నాయి. ప్రదర్శనలో సుమారు 50ప్రత్యేక స్టాల్‌లలో,చేతి వృత్తుల అద్భుతమైన కళాఖండాలు, చేనేత వస్త్రాలు నోరూ రించే, రుచికరమైన పిండి పదార్థాలు,ఆర్టిఫిషల్ ఆభరణాలు,హెర్బల్ ప్రోడక్ట్‌లు, హస్త కళా వస్తువులు, స్టైలిష్ జూట్ బ్యాగులు,భోజన ప్రియులకు లైవ్ ఫుడ్‌కోర్ట్‌లు, గృహోపకరణాలు, ఇంకా అనేక వస్తువులు లభిస్తాయి. గ్రామీణ మహిళల ప్రతిభను ప్రోత్సహిస్తూ,వారి ఆర్థిక వ్యవస్థను సుస్థిరం చేసే ప్రయత్నంలో భాగంగా మీరందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమము విజయవంతం చేసేందుకు ఇప్పటికే జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది. సోషల్ మీడియా ద్వారా అలాగే పట్టణంలో ఆటోల ద్వారా ప్రచారం చేపట్టడం జరిగింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వున్న మహిళా సంఘాల ఉత్పత్తులు ఇప్పటికే స్టాల్స్‌లో సిద్దంగా వుంచారు. పర్యాటకుల కొరకుఅన్ని రకాలవసతులు సమకూర్చారు.పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం తినుబండారాలు,కళాకారుల ద్వారా ప్రతిరోజు సాయంత్రం 5.30గం.ల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పర్యాటకుల కు ప్రవేశ రుసుము లేదు అందరు ఆహ్వానితులే. కావున ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్

**నారాయణపేట, మార్చి 22 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ 2026జిల్లా కార్యశాల జిల్లాఅధ్యక్షుడు సత్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా విద్యాసాగర్ రెడ్డి,సోల్కర్ హాజరై పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారంపై నాయకులకు మార్గనిర్దేశం చేశారు. అలాగే బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ, రాష్ట్ర నాయకులు రతంగ్ పాండు రెడ్డి, బీజేపీ నారాయణపేట జిల్లా ఇంచార్జ్ బొక్క బలరెడ్డి, కొడంగల్ నాయకులు పూనమ్ చంద్ లాహోటి, బంటు రమేష్, బీజేపీ పేట మున్సిపల్ చైర్మన్ కొండ శ్వేత, వైస్ చైర్మన్ మంజుల రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యశాలలో జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, సర్పంచులు, వార్డ్ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలా..బార్ లా..!

- నిబంధనలకు పాతర..
- పట్టించుకోని అధికారులు



మద్యం దుకాణంలో విక్రయిస్తున్న వాటర్ బాటిల్లు, కూల్ డ్రింక్‌లు

**బిజినేపల్లి, మార్చి22 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో మద్యం దుకాణాదారులు ఎక్సైజ్ నిబంధనలను పాటించడం లేదు. మద్యం దుకాణాల నిర్వాహకులు వైన్ షాపుల వద్ద అనధికారిక పర్మిట్ రూములను ఏర్పాటు చేశారు. ఆయా దుకాణాల్లో మద్యం కొనుగోలు చేసిన వ్యక్తులు దుకాణ నిర్వాహకులు ఏర్పాటు చేసిన రూములలో మద్యం సేవిస్తు జేబులో గుల్ల చేసుకుంటున్నారు. దుకాణాల్లో కేవలం మద్యం మాత్రమే విక్రయించాల్సి ఉండగా అందుకు బదులుగా నీళ్ల బాటిళ్లు, కూల్ డ్రింకులు, గ్లాసులు మందుబాబులకు అంటగడుతున్నారు. ఇది అందరికీ కనిపిస్తున్న బహిరంగ రహస్యం. మద్యం దుకాణాలా లేక బార్‌లా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సాధారణంగా వైన్స్ దుకాణాల్లో కేవలం మద్యం విక్రయాలను మాత్రమే చేయాలి. బార్లు, రెస్టారెంట్లకు వెళ్లడానికి పేద ప్రజలకు స్థోమత సరిపోదనే కారణంతో రాష్ట్ర ప్రభుత్వం వైన్స్ షాపుల వద్ద పర్మిట్ రూం ఏర్పాటుకు అనుమతులు ఇచ్చింది. మద్యం పాలసీ ప్రకారం పర్మిట్ రూం ఉన్న ప్రాంతంలో మద్యం కొనుగోలు చేసి, అక్కడే నిలబడి తాగడానికి వెసులు బాటు ఉండాలి. కానీ దుకాణదారులు షెడ్లు వేసి మరీ, పర్మిట్ రూమ్‌లను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మద్యం దుకాణం నడిపితే గిట్టుబాటు ఎలా అవుతుందని అనుకున్నారేమో వక్రమార్గాలు తొక్కుతున్నారు. బార్ అండ్ రెస్టారెంట్ల మాదిరిగా చికెన్, మటన్, గుడ్లు, ఆమ్లేట్, తదితర ఆహార పదార్థాలను వండి అందజేస్తున్నారు. మద్యం దుకాణాలు ఉదయం 11గంటల నుంచి రాత్రి 10గంటల వరకు నడుపుకోవచ్చు అన్నది నిబంధన. పండగ పూట అయితే ఉదయం 7గంటలకే తెరిచి రాత్రి 11గంటలవరకు విక్రయాలు జరుపుతున్నా అడిగే నాథుడే కరువయ్యారు. మద్యం దుకాణాల పరిసరాల్లో నివాసగృహాలు ఉండడం చిన్న పిల్లలు, వృద్ధులు,మహిళలు వెళ్ళేందుకు ఇబ్బందులు పడాల్సివస్తోంది. మద్యం షాపులకు అనుమతు మంజురు చేసిన ఎక్సైజ్ శాఖ అధికారులు సైతం చూసీ చూడనట్టు వ్యవహరిస్తుంటంతో మద్యంవిక్రయాలు విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్నాయని ఆరోపణలను వెల్లువెత్తున్నాయి.

**పట్టించుకోని అధికారులు:** మద్యం దుకాణాలు లేని గ్రామాల్లో చిన్న చిన్న కిరాణా షాపులు, హోటల్స్ ఇందు కోసం ఎంపిక చేసుకొని రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు అడ్వాన్స్ రూపంలో తీసుకొని మద్యంషాపు యజమానులు మద్యాన్ని సరఫరా చేస్తున్నారు.ఇలా బెల్టుషాపులు ఏర్పాటు చేసుకున్న వారు ఎంఆర్‌పి ధర కంటే రూ.30 నుంచి 40లు అదనంగా అమ్ముతున్నారు. ఈ ప్రాంతంలో బెల్టుషాపు నాది.. నేనే మద్యం సరఫరా చేస్తా అంటూ అక్రమ మార్గాల్లో మద్యం అమ్మకాలు చేపడుతున్నారు. పల్లెల్లో నిబంధనలకువిరుద్ధంగా బెల్టుషాపులు నడిపేస్తున్నారు. అక్రమంగా సిట్టింగ్‌లు ఏర్పాటు..!బెల్టుషాపుల్లో సిట్టింగ్ ఏర్పాట్లు చేస్తున్నా పట్టించుకొనేవారు లేరు. బెల్ట్ దుకాణాల్లో ఆహార పదార్థాలు తయారు చేస్తూ మందుబాబులకు అందజేస్తున్నారు. బెల్టు షాపుల మధ్య పోటీ పెరగడంతో కస్టమర్లను ఆకర్షించేందుకు ఇళ్లలోనే ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. పలు మద్యం దుకాణాల నుంచి బెల్టు దుకాణాలకు అధికారుల కళ్లెదుటే మద్యం సరఫరా చేస్తున్నా పట్టించుకునే నాథుడు లేడు.





నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న పర్మిట్ రూం

# పెబ్బేరు సంత స్థలంపై ఈగ వాల్ళనివ్వం

**దోచేయాలని చూసి.. నేడు నీతి మాటలు మాట్లాడడం విడ్డూరం : వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, మార్చి 22 ప్రభాతవార్త :** వనపర్తి చరిత్రలో సురవరం నుంచి మొదలు పెడితే చివరిగా చిన్నారెడ్డి వరకు ఎమ్మెల్యేలంతా తులసి మొక్కలుగా పూజింపబడితే, పదేళ్ల నియంత పాలన చేసిన ఒకే ఒక్కడు మాత్రం గంజాయి మొక్కల తయారయ్యాడని,అలాంటి గంజాయి మొక్కను పీకి అవతల పడేయాలని వనపర్తిని కాపాడుకుందాం అని 2023లో జరిగిన ఎన్నికల్లో ప్రజలను కోరితే పీకి అవతల పరేశారని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తీవ్రంగా ఆరోపించారు. ఆదివారం వనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి గత 5 సంవత్సరాలు అధికారం అప్పగిస్తే పాలకుండ దగ్గర దొంగ పిల్లినికాపలా పెట్టినట్లు నియోజకవర్గంలోని సంపదనంత దోచుకున్నాడని ఆయన విమర్శించారు. ప్రస్తుతం జరిగిన ఎమ్మెల్యే, ఎంపీ, గ్రామ సర్పంచ్, మున్సిపల్ కౌన్సిలర్ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజారిటీ సాధించిందని, ఆరిజల్ట్స్ తో మైండ్ దొబ్బి కొంతమంది రండలు పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని అన్నారు.నియంత పాలన నడిచిన రోజునే ఎక్కడ భయపడ లేదని తాను గుండు సూదితో గుచ్చితే నేను గడ్డపారతో కుచ్చుతానని బాహాటంగా చెప్పి మరి చేశామని ఎమ్మెల్యే అన్నారు. ఇప్పటికీ అదే స్టాండ్ మీదఉన్నామని ఆయన చెప్పారు. తామెప్పుడు ఎవరిని అగౌరపరిచే విధంగా మాట్లాడలేదని, కొందరు వెధవలకు వాళ్ళ భాషలోనే చెబితేనే అర్థం అయ్యేటట్లు ఉందని నేడు ఈ విధంగా మాట్లాడవలసి వస్తుందని ఆయన అన్నారు.పెబ్బేరు సంత స్థలంలో పూజారుల తరఫున న్యాయవాదిని తానేనని ఒప్పుకోవడం జరిగిందన్నారు.100 సంవత్సరాలుగా వేణుగోపాల స్వామి ఆలయానికి సంబంధించిన ఈనామ్ భూమి అది అని అందరికీ తెలుసునని, అప్పటినుంచి ఇప్పటి వరకు సంత ప్రశాంతంగా కొనసాగిందన్నారు.1973లో ఒక ప్రొసీడింగ్ వచ్చిందని 392 సర్వే నెంబర్లు 15 ఎకరాలు, సర్వేనెంబర్ 405లో 15ఎకరాల భూమి మొత్తం 30ఎకరాల 19 గుంటలు వేణుగోపాల స్వామి దేవుడిపై ఆయన దూపదీప నైవేద్యాల కోసం కేటాయించబడిందన్నారు.ఆ గుడి ద్వారా వచ్చే ఆదాయంతో పూజారులు వాళ్ళ జీవనాన్ని కొనసాగించేందుకు కేటాయించారు అని అన్నారు. తదనంతరం వేణుగోపాల స్వామి ఆలయానికి సంబంధించిన రిజిస్టర్లలోని కాస్ర పహానిలో దేవుడు వేణుగోపాల స్వామిని మనిషి వేణుగోపాలస్వామిగా చిత్రీకరించి రాశారని అది చేసిన ఎవరు చేసింద్రు ప్రజలకు అర్థమై పోతుందన్నారు.పూజార్ల తరపు న్యాయవాదికి పూర్తిగా తెలుసునని విమర్శించారు. ఈ భూమికి సంబంధించి మహబూబ్‌నగర్, గద్వాల ఆర్డీవోలు సైతం ఈ భూమి పూర్తిగా వేణు గోపాల స్వామి ఆలయానికి -మిగతా3లో

# రైతు సంక్షేమమే ధ్యేయం

**ఎదిర రైతు వేదికలో రైతు భరోసా**

**వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్**

**మహబూబ్‌నగర్, మార్చి22 ప్రభాతవార్త:** రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రతి రైతుకు అండగా ఉంటామని మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎదిర రైతు వేదికలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబ్ నగర్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పామ్ ఆయిల్ సాగు ప్రారంభోత్సవం, రైతు భరోసా నిధుల విడుదల ప్రక్రియను వీక్షించారు. ముఖ్యమంత్రి బటన్ నొక్కి నేరుగా రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులను జమ చేశారు.ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహిస్తూ రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మేయర్‌ను అధికారులు రైతులుస్థానికులు సన్మానించారు.కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ లలిత, వ్యవసాయ అధికారులు, ఎదిర గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



సీఎం ప్రసంగాన్ని వీక్షిస్తున్న రైతులు అధికారులు

## షహీద్ భగత్ సింగ్ ఆశయాల సాధనకై యువతరం కృషి చేయాలి

**● పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి పి. మధు, సంతోష్ పిలుపు**



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న పివైఎల్ నాయకులు

**దామరగిద్ద, మార్చి 22 ప్రభాతవార్త:** దేశ స్వాతంత్రం కోసం ఉరి కొయ్యను ముద్దాడి ప్రాణాలర్పించిన షహీద్ భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ థాపర్ ల 95వ వర్ధంతి సభలను జయప్రదం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో దామరగిద్ద మండల కేంద్రంలోని భగత్ సింగ్ విగ్రహం అంబేద్కర్ చౌరస్తా వద్ద వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పివైఎల్ జిల్లా సహాయకార్యదర్శి పి.మధు, మండల నాయకుడు సంతోష్ మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో పాలకులు అబద్ధాల ప్రచారం చేస్తూ, మతం పేరుతో విభేదాలు సృష్టించి ప్రజల ఐక్యతను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం యువతను పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. దేశభక్తి పేరుతో ప్రజలను మభ్యపెట్టి, దేశ సంపదను పెట్టుబడిదారులకు అప్పగిస్తున్నారని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే డ్రగ్స్, గంజాయి, మద్యం వంటి వాటి విస్తరణ వల్ల సమాజంపై ప్రతికూల ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. షహీద్ భగత్ సింగ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని మతోన్మాదం, కుల వివక్షకువ్యతిరేకంగా యువత, విద్యార్థులుపోరాటాన్ని తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ అవకాశాలకల్పన, మత్తు పదార్థాల నియంత్రణ కోసం సంఘటితంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ నాయకులు యం.రాజు, శ్యామ్‌కుమార్, అంజి, బస్వరాజ్, రవీందర్, అశోక్, శంకర్, శ్యామప్ప, అంజప్ప తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

**వనపర్తి, మార్చి 22 ప్రభాతవార్త:** వనపర్తి స్థానిక రాణి లక్ష్మీదేవి అమ్మ డిగ్రీ కాలేజ్ 1980, 83 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఓ ప్రయివేటు హోల్లో ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆనాటి అధ్యాపకులు బిఎల్ఎన్ మూర్తి, సిద్ధిరామరెడ్డి, శివరామకృష్ణ, అనంతరెడ్డి, దశరథ రాములు, కృష్ణయ్య తదితరులు హాజరై పూర్వ విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ నాడు తాము విద్యార్థులకు పాఠాలు బోధించగా, నేడు వారు సమాజంలో ఉన్నత స్థానాల్లో నిలిచి తమకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. గురుశిష్య సంబంధం కాలానుగుణంగా మరింత బలపడిందని తెలిపారు. నాటి కాలంలో ఉన్న సరళజీవన విధానం, పరస్పరగౌరవం, విలువలు, నేటి ఆధునిక జీవన శైలిమధ్య ఉన్నతేడాలను వివరిస్తూ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. పూర్వ విద్యార్థులు తమకాలేజ్ రోజుల జ్ఞాపకాలనుగుర్తుచేసుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సమ్మే ళనం పాత స్నేహాలనుమరింతబలపరిచే వేదికగానిలిచింది. కార్యక్రమం ఆనందభరిత వాతావరణంలో సాగింది.

## బడ్జెట్ కేటాయింపులో విద్యారంగానికి మూడోసారి తక్కువ నిధులే..

**ఉప్పునుంతల, మార్చి 22 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యారంగానికి కేవలం 8.2శాతం నిధులు కేటాయించడం అన్యాయమని, ఈ నిధులు విద్యారంగానికి ఏ మూలకు సరిపోవని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.గోవర్ధన్, జక్క రామస్వామిలుఅన్నారు. ఈ బడ్జెట్‌ను డిటిఎఫ్ సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మొత్తం 3.24.234 కోట్ల లో కేవలం 26.674 కోట్లు మాత్రమే విద్యారంగానికి కేటాయించి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. మేనిఫెస్టోలో చెప్పిన 15శాతం నిధులు కేటాయిస్తామని చెప్పిన హామీని నిలబెట్టు కోలేకపోయారనీ అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వము అంతరాల విద్యను అందించడానికి పూనుకున్నారని, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, ఇంటర్నేషనల్ పాఠశాలలు ప్రారంభించి, ప్రధాన స్రవంతిలో ఉన్న పాఠశాలలను విస్తరించిందని అన్నారు. విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు పునసమీక్షించి కనీసం 20శాతం నిధులు కేటాయించి, ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి చర్యలు తీసుకోవాలని డిటిఎఫ్ కోరింది. 2023 జులై 1 నుంచి అమలు కావలసిన పిఆర్‌సి గడువు ముగిసి 32 నెలలు కావస్తున్న ఇంతవరకు నివేదికను తెప్పించుకోలేక పోయిందన్నారు. ఈ అంశంపై కనీసం బడ్జెట్ సమావేశంలో ప్రస్తావించకపోవడం చాలాఅన్యాయమని అన్నారు. అదే విధంగా 2024 మార్చి నుంచి పదవి విరమణ పొందిన ఉపాధ్యాయ ఉద్యోగుల పెన్షనరీ బకాయిల చెల్లింపుకు సంబంధించి బడ్జెట్ లో ఎలాంటి ప్రస్తావన లేకపోవడం సరైంది కాదన్నారు. విద్యారంగానికి సరిపోను నిధులు కేటాయించకుండా, విద్యారంగాన్ని బాగు చేస్తామనడం, ఉపాధ్యాయులను మభ్య పెట్టడం కాదా? ఎలా బాగు చేస్తారని డిటిఎఫ్‌నాయకులు ప్రశ్నించారు. విద్యా శాఖకు బడ్జెట్ కేటాయింపులను పునః సమీక్షించి, బడ్జెట్ పెంచాలని డిటిఎఫ్ డిమాండ్ చేస్తుందన్నారు.

## ముంపు రైతులకు పరిహారం చెల్లించాకే కట్ట పనులు చేపట్టాలి



గనప సముద్రం కట్ట పనులను అడ్డుకున్న రైతులు

**ఖిల్లాగణపురం మార్చి 22, ప్రభాతవార్త;** సముద్రంలో మునుగు వాటుకు గురవుతున్న ముంపు రైతులకు నష్టపరిహారం చెల్లించినాకనే కట్ట మరమ్మత్తులు చేపట్టాలని ముంపు రైతుల కమిటీ అధ్యక్షులు నల్లమద్ది రవీందర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఘనపసముద్రం చెరువు కట్ట పనులను కాంట్రాక్టర్ ప్రారంభించారు చిరు లోపల ఉన్న మొరంను జెసిబి లతో కట్టమూర్తుకు తరలిస్తుండగా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డితో పాటు పలువురు రైతులు అడ్డుకున్నారు. గణప సముద్రం లోపల ఉన్న దాదాపు 600ఎకరాలలో 300 ఎకరాలకు సంబంధించిన రైతులు ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారానికి ఒప్పందం చేసుకొని అనుమతి పత్రాలు అందజేశారు. ఇంతవరకు రైతులకు నష్టపరిహారం రాకపోవడంతో పాటు వారికి రావలసిన రైతు పెట్టుబడి రూపాయల కూడా రాకపోవడంతో వాలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ పనులను అడ్డుకున్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ముంపు రైతులకు నష్టపరిహారం డబ్బులు చెల్లించాలని వాళ్ల కోరారు.

## ధన్వాడ మండల వీర సేవా లింగాయత్ నూతన కమిటీ ఎన్నిక

**ధన్వాడ, మార్చి 22 ప్రభాతవార్త:** ధన్వాడ మండలంలోని వీర సేవా లింగాయత్ సంఘానికి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలు సెంట్రల్ కమిటీ సభ్యుడు గాజుల శివ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి లకాకుల శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడిగా జాజిమి శివకుమార్, అధ్యక్షుడిగా ఆవుటి సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా జాజిమి వీరప్ప, కోశాధికారిగా ఉల్లిబాలరాజ్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా, కమిటీకి ముఖ్య సలహాదారులుగా వీరభద్రప్ప, ఏ.శ్రీశైలం, సుంకరి రాచప్ప, గాజుల నారాయణ స్వామిని నియమించారు. నూతన కమిటీ సభ్యులు సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని, మండలం లోని లింగాయత్ సమాజానికి సేవలందించేందుకు కట్టుబడి ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



మండల వీర సేవా లింగాయత్ నూతన కమిటీ

## నూతన చలివేంద్రమును ప్రారంభించిన ఎమ్మెల్యే

**గద్వాల మార్చి 22, ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలోఎమ్మెల్యే తనయుడు యువ నాయకుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి జన్మదిన సందర్భంగా నూతన చలి వేంద్రాన్ని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు. మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నా కుమారుడు సాయిసాకేత్‌రెడ్డి జన్మదిన సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ అనవసరపు వృధా ఖర్చులు పెట్టకుండా ప్రస్తుతం వేసవికాలం సందర్భంగా ప్రజలకు ఉపయోగకరమైన చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరు నాకుమారుని జన్మదిన సందర్భంగా వృధా ఖర్చులు చేయకుండా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను చేయాలని సూచించారు . పేద ప్రజలకు ఉపయోగకరమైన కార్యక్రమాలను చేయడం వల్ల లక్షలు ఖర్చుపెట్టిన రాని అనుభూతిని పొందవచ్చు అన్నారు. సంపూరర్ణ ఆనందం ఒక పేద ప్రజలకు ఉపయోగకరమైన విద్యార్థులకు, ఉపయోగకరమైన కార్యక్రమాలు చేయడం వల్ల చాలా ఆనందంగా ఉంటుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, వేణుగోపాల్ ,మాజీపీ ఏ సి ఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ బాబర్, మున్సిపల్ కౌన్సిలర్స్ నాగులు యాదవ్, చంద్రశేఖర్ ఎం కే సత్యం, మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ కౌన్సిలర్స్ మురళి, నరహరి శ్రీనివాసులు, శీను ముదిరాజ్, మహేష్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ సతీష్, రిటైర్డ్ హెడ్మాస్టర్ కృష్ణయ్య, నాయకులు వంట భాస్కర్ సుదర్శన్, ప్రవీణ్, లక్ష్మన్న, రిజ్వాన్, మోసిన్, కురుమన్న, వెంకటేశ్వర్ రెడ్డి ,సంఘాలనరసింహులు, రాముడు, నర్సింహాలుయాదవ్, కుమార్, హనుమంతయ్య, షాషా, సూర్య ప్రకాష్ చిరు పాల్గొన్నారు.



ప్రజలకు నీటిని అందజేడుతున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

## నిరాధారమైన తప్పుడు ఆరోపణలు సరికాదు!

- **ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే నిత్యం ప్రజల మధ్య ఉంటున్న నేతలు**
- **నోటికొచ్చినట్లు ఆరోపణలు చేస్తే ఊరుకోం..**
- **సర్పంచ్ మిద్దె ఇందిరా రాములు**

**బిజినేపల్లి, మార్చి 22 ప్రభాతవార్త:** నిత్యం ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్న నియోజకవర్గం ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని సర్పంచ్ మిద్దె ఇందిరా రాములుఅన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ బిజినేపల్లి రెవెన్యూ పరిధిలోని జుట్టాయికుంట శిఖంను అక్రమంగా చదను చేయాలని ప్రయత్నించిన వ్యక్తులపై మొదటగా తామే 16వ తేదీన తహసిల్దార్, ఎస్ఐలకు ఫిర్యాదు చేశా మని వివరించారు. నిత్యం ప్రజల మధ్యన ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తే ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు. ప్రజా సంక్షేమం కోసం, సమస్యల పరిష్కారంకృషి చేస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలుముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నారన్నారు. సర్వే నెంబర్ 458లో జుట్టాయి కుంటకట్టను గుర్తుతెలియని వ్యక్తులు చదును చేయడంపై తమ దృష్టికి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి, సంబంధిత అధికారుల దృష్టికి మొదటగా తామే తీసుకువెళ్లినట్లు వివరించారు. ప్రతిపక్ష పార్టీ నేతలు ఏదైనా విషయంపై ఆరోపణలు చేసేటప్పుడు, అవి నిజామా కాదా అని సరి చూసుకోవాలని హితవు పలికారు. ఎమ్మెల్యే అండ తో కుంట కబ్జా ! అని చౌకబారు రాజకీయాలు మానుకొని, నిజా నిజాలు తెలుసుకోకుండా చేసేఆరోపణలు బాధ్యతారాహిత్యానికి సంకేతం అని విమర్శించారు. ప్రజా ప్రస్థానంలో 40ఏళ్లుగా ఉంటూ ఎక్కడఅవినీతి అన్యాయాలకు ప్రోత్సహించని చరిత్ర కూచుకుల్ల కుటుంబానికి దక్కుతుందన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో దేవాలయ భూములు గ్రామ కంఠం ఇతరత్రా ప్రభుత్వ భూములకు రక్షణ కల్పిస్తూ ముందుకు సాగుతున్నట్లు వివరించారు. కొందరు సోషల్ మీడియా ద్వారా పత్రికలను, పాత్రికేయులను తప్పుడు దోవ పట్టించాలని చూస్తున్నారని ,వాస్తవాలు తెలుసుకొని కథనాలు రాయాలని కోరారు. నోటికొచ్చినట్లు ఆరోపణలు చేస్తే ఊరుకోమని సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నవ్యక్తులపై ఆరోపణలుచేయడం మానుకోవాలన్నారు. రెండుమూడు రోజులుగా ప్రభుత్వసెలవులు ఉండడంతో తహసిల్దార్ విచారణ చేపట్టడం ఆలస్యం జరిగిందని అయినప్పటికీ పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు తమవంతుగా ప్రభుత్వ అధికారులకు అండగా నిలుస్తామని వివరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, మాజీ సర్పంచ్ గంగన మోని తిరుపతయ్య, ఉప సర్పంచ్ మహేష్ యాదవ్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు ముక్తార్, కత్తే ఈశ్వర్, నసీర్, మిద్దె సురేష్ ,శ్రీకాంత్, పండ్లపాషా, రాజు తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ ఇందిరా రాములు

## మహిళలు అన్ని రంగాల్లో స్వతంత్రంగా ఎదగాలి

**● ఎంఈఓ మాధవి**

**ధన్వాడ, మార్చి 22 ప్రభాతవార్త:** మహిళలు రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో స్వతంత్రంగా ఎదగాలని ఊట్కూరు మండల విద్యాధికారి (ఎంఈఓ) మాధవి పిలుపునిచ్చారు. ప్రగతిశీల మహిళా సంఘం ( పిఓడబ్ల్యు) ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా రాజకీయ శిక్షణా తరగతులు ధన్వాడ మండలం పాతపల్లి గ్రామంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఇంకా అనేక రంగాల్లో వెనుకబడి ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆడపిల్లల చదువుపై ఇప్పటికీ నిర్లక్ష్యం కొనసాగుతోందని, మహిళలు స్వతంత్రంగా ఆలోచించడాన్ని కూడా అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. రాజకీయాల్లో మహిళల పాత్రను తగ్గించి చూడడం సరైంది కాదని అన్నారు. చదువు మహిళల అభివృద్ధికి మూలమని, ఒక మహిళ చదివితే కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వరకట్న హత్యలు, కుటుంబ హింస వంటి సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో మహిళలు ధైర్యంగా తమ హక్కుల కోసం పోరాడాలని సూచించారు. సమాజంలో ఉన్న అన్యాయాలను ప్రశ్నిస్తూ, స్త్రీ-పురుష సమానత్వాన్ని సాధించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు శారదా, జిల్లా కార్యదర్శి సౌజన్యతో పాటు జి. సావిత్రమ్మ, ఎస్. సావిత్రమ్మ, సరళ, అనిత, జ్యోతి, లక్ష్మి, రాధిక, సునీత, మంజుల, రాధమ్మ, లలిత, ఏఐపీకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు సలీమ్, రైతు సంఘం జిల్లా నాయకులు కృష్ణయ్య, గ్రామ సర్పంచ్ టెరప్ప తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈఓ మాధవి

## బడ్జెట్‌లో ముదిరాజ్‌లకు రూ.2 కోట్లు కేటాయించాలి

- **రాష్ట్ర బడ్జెట్‌లో మత్స్యకారుల ఊసేలేదు**
- **బీసీల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం**
- **ముదిరాజ్ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించని ప్రభుత్వం**
- **మత్స్యకార సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ**

**భూత్పూర్, మార్చి 22, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం బీసీలతో పాటుముదిరాజ్, మత్స్యకారుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని జిల్లా మత్స్యకార సహకార సంఘం మాజీ అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ అన్నారు. ఆదివారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో మండల మత్స్యకారులతో కలిసి మనెమోని మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మనెమోని సత్యనారాయణ మాటాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రూపొందించిన 2027 రాష్ట్ర బడ్జెట్‌లో ముదిరాజ్ ఊసేలేదని అన్నారు. ముదిరాజ్‌లు, మత్స్యకారులకు ఏటా రు.20వేల కోట్లు కేటాయిస్తూ, ఐదేళ్లలో రు.లక్ష కోట్లతో ముదిరాజ్‌లు, మత్స్యకారుల సంక్షేమానికి పాటుపడతానని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. భూత్పూర్ మండల కేంద్రంలో రు.2కోట్లతో మత్స్యకార మార్కెట్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించి, ఇందుకోసం స్థలాన్ని ఏర్పాటు చేసి, బోర్డును తగిలించి ప్రభుత్వం మళ్లీ యూటర్న్ తీసుకుందని అన్నారు. రాష్ట్ర హైదరాబాద్‌లో ఏడాదిన్నర క్రితం ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు ఇంతవరకు పైసా నిధులు కేటాయించకపోవడం దురదృష్టకరమని మనెమోని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మత్స్యకార సంఘాలకు రు.10లక్షల నిధులు కేటాయించి ఆదుకుందని, ఉమ్మడి పాలమూరు జిల్లాల్లోని చెరువులు, కుంటల్లో ఏటా 12కోట్ల చేపపిల్లల్ని వదిలి మత్స్యకారులకు బీఆర్ఎస్ ప్రభుత్వం జీవనోపాధిని కల్పించిందని, మత్స్యకార కుటుంబాలకు 11,500 లూనా మోపెడ్లను పంపిణీ చేసిందని పేర్కొన్నారు. మదిరాజ్‌లు, మత్స్యకారులకు జీవనోధిగా ఉంటున్న చెర్వులపై రకం మాఫీ చేసిందని మనెమోనిఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇకనైనా రాష్ట్రప్రభుత్వం బీసీలు, ముదిరాజులు, మత్స్యకారులపై సవతిప్రేమ చూపించకుండా ముదిరాజ్‌లు, మత్సకార సంఘాలకు రు.2వేల కోట్లు వెంటనేకేటాయించి ఆదుకోవాలని మనెమోని సత్యనారాయణ డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో భూత్పూర్ మండల ముదిరాజ్, మత్స్యకార సంఘాల సభ్యులు గొడుగు వెంకటరాజు, బోల వెంకట్రాములు, ఎర్ర ముత్యాల బాలప్ప, మేకల సత్యనారాయణ, ఆకుల వెంకటయ్య, లక్ష్మయ్య, ఆకుల రాములు, పట్నం రాములు, ఎంకంపల్లి మల్లేష్, పట్నం శ్రీశైలం, చీపుర్ల భీంసేన్, బోల కృష్ణయ్య, బాల్‌రాజు, గొడుగు లక్ష్మయ్య, గంగాపురం రవీందర్, సోంగోపాల్, లక్ష్మయ్య, మూష చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ముదిరాజ్ నేత, మత్స్యకార సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ

## ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించాలి

**చిన్న చింతకుంట, మార్చి 22 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను చట్టబద్ధత కల్పించాలని భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు కోట రాములు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని మాజీ సర్పంచ్ మోహన్ గౌడ్ స్వగృహంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మొదటి ఫైల్ లోనే సంతకం చేసిన సీఎం రేవంత్ కానీ నేటికీ చట్టబద్ధత కల్పించలేదని, చట్టం చేస్తే పేదలందరికీ నేరుగానగదు అందుతుందని అందుకే కాలయాపన చేస్తున్నారన్నారు. మొన్న ప్రకటించిన రాష్ట్ర బడ్జెట్‌లో పేదలను నిలువన ముంచారని ఆయన విమర్శించారు. ప్రజా ప్రభుత్వం చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం దగా కోరు ప్రభుత్వమని విమర్శించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలను అలాగే రైతులనుఈ బడ్జెట్లో పంగనామం పెట్టిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వం దక్కుతుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అన్ని చీకట్లే అన్నట్టుగా మీ పాలన కొనసాగుతుందని, తొందరలోనే రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చీకట్లోకి తరిమెందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు కరుణాకర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి వేణుగోపాల్, పల్లమర్రి మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, నాయకులు సంతోష్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మహిపాల్, ఇబ్రహీం, రియాజ్, రాము గౌడ్, దావీద్, మల్లెల బాలరాజ్ ,జక్క రయ్య తదితరులు ఉన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేతలు

## నేడు యథావిధిగా ప్రజావాణి

**గద్వాల మార్చి 22 , ప్రభాతవార్త:** నేడు సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని గత సోమవారం అధికారులకు జనాభా గణన శిక్షణ కార్యక్ర మాలు ఉన్నందున తాత్కాలికంగా రద్దు చేయడం జరిగినదని తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని తిరిగి సోమవారం 23వ తేదీ నుండి నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు ప్రజలసమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులను స్వీక రించడం జరుగుతుందన్నారు. ప్రజలు తమ సమస్యల పట్ల కలెక్టర్ కార్యా లయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలోతమ దరఖాస్తులను అందజేయాలని సూచించారు. ఇదేవిధంగాఅన్నిమండల కేంద్రాలలోని తహసిల్దార్ కార్యాలయాలలో కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజా సమస్యలను అక్కడి కక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు.



జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

## తివాని పల్లె గ్రామంలో మృత్యువాత పడుతున్న పశువులు

- **గ్రామంలో అయిదు పశువులపై దాడి**
- **పశువులను కాపాడుకునేందుకు శతవిధాల ప్రయత్నం చేస్తున్న గ్రామస్తులు**

**మల్దకల్ మార్చి 22, పభాతవార్త:** మండలంలోనినే తివాని పల్లి గ్రామంలో గత నెల రోజులుగా గ్రామంలోని పంట పొలాల దగ్గర ఉన్న పశువులపై వరుసగా దాడులు జరుగుతున్నాయి. చిరుత పులి సంచరిస్తుందా లేక ఇతర ఏవైనా భారీ జంతువులు వీటిపై దాడి చేస్తున్నాయని తెలియని పరిస్థితి నెల కొందని ఆ గ్రామానికి చెందిన రైతులు తెలిపారు. సాయంత్రం అయిందంటే చాలు భయంతో పశువులని ఇంటి దగ్గరకు తీసుకెళుతున్నామని తెలియజేశారు. ఎప్పుడు ఎవరి పశువులపై దాడి జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది అన్నారు. ఒకే రైతుకు చెందిన ఐదు పశువులు చనిపోవడంతో రైతులు ఒక్కసారిగా కంగు తిన్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు పశువులపై దాడి జరిగిన ప్రదేశాలను పరిశీలించి ఇది చిరుత కాదు ఇతర జంతువు వల్ల దాడి జరుగుతుందని నిర్ధారణ చేశారన్నట్లు సమాచారం. అయినప్పటికీ ఈరోజు మరోసారి ఒలేగ దూడపై దాడి జరగడం గాయపడడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పశువులను కాపాడాలని రైతులు ప్రజలు కోరారు.



ఇతర జంతువు వల్ల దాడి అయిన పశువు

## సిబి తండాలో వ్యక్తి మృతి

**ఉప్పునుంతల, మార్చి 22 ప్రభాతవార్త:** మండలంలోని సిబి తండాకు చెందిన జెల్ల గురువయ్య(45)అనే వ్యక్తి చనిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. వారి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి జెల్ల గురువయ్య తరచుగా అటవీ ప్రాంతంలో షికారికి వెళ్లే వాడని అందులో భాగంగా గురువారం అటవీ ప్రాంతంలో షికారికి వెళ్లాడని, నాటు సారాతాగి అటవీ ప్రాంతంలోనే పడిపోయాడు. అడవి ప్రాంతంలో చనిపోయి దుర్వాసన ఏర్పడడంతో శనివారం పశువుల కాపరులు వాసన పసిగంటి దగ్గర వెళ్లి జెల్ల గురువయ్య మృతి చెందినట్లు కాపర్లు గ్రామస్తులకు, కుటుంబ సభ్యులకు వివరించారు. ఈ సంఘటనపై ఉప్పునుంతల పోలీసులకు సమాచారం అందించారు. ఆదివారం ఎస్సై వెంకట్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏఎస్ఐ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో వైద్యాధికారి డాక్టర్ మహేష్ సంఘటన స్థలం వద్ద పోస్టుమార్టం నిర్వహించారు. మృతుని భార్యఇప్పటికే ఒకకుమారుడు, ఇద్దరు కూతుళ్ల ఉన్నట్టు గ్రామస్తులు వివరించారు. మృతుని కూతురు మేఘన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ బ్రహ్మయ్య తెలిపారు. మృతుడు ఈ నెల 19 నుంచి కన్పించడం లేదని కూతురు ఫిర్యాదు చేసినట్లు ఏఎస్ఐ బ్రహ్మయ్య తెలిపారు.

## సైజ్ తగ్గిన గుడ్లు

**- అంగన్‌వాడీలలో నాణ్యతపై సందేహాలు**

**దామరగిద్ద, మార్చి22 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలంలోని అంగన్ వాడి కేంద్రాల్లో పిల్లలు మరియు బాలింతలకు పౌష్టి కాహారంగా అందిస్తున్న గుడ్ల సైజు తక్కువగా ఉన్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులను ప్రశ్నించగా, గుడ్ల పంపిణీ కేంద్రం నుంచే చిన్న సైజుగుడ్లు వస్తున్నాయని వారు తెలిపారు. అయితే, పిల్లల పోషకాహారంలో ముఖ్యమైన భాగమైన గుడ్ల నాణ్యత తగ్గడం పట్ల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, సరైన సైజు, నాణ్యమైన గుడ్లు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



సైజ్ తగ్గిన అంగన్‌వాడీ గుడ్లు

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం



చలివేంద్రం ప్రారంభిస్తున్న దృశ్యం

**నారాయణపేట, మార్చి 22 ప్రభాతవార్త:** నారాయణ పేట జిల్లా కేంద్రం లో వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు గీత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడంఅభినందనీయమని కౌన్సిలర్ రాఘవేంద్ర పేర్కొన్నారు. సివిల్ లైన్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో పేదలతో పాటు ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం పుణ్యసార్థకమని అన్నారు. ప్రతి వార్డులోని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు డా.గీత, ప్రముఖ ల్యాప్రోస్కోపిక్ సర్జన్ డా. విశ్వనాథ్ మాట్లాడుతూ వేసవిలో అత్యవసర పరిస్థితులు తప్ప బయట తిరగకుండాజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు దాహం వేసిన వెంటనే మంచినీరు, నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి ద్రవపదార్థాలను తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డా.థౌసిఫ్, సునీల్, సిబ్బంది రామకృష్ణ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఊర చెరువు పరిరక్షణ కమిటీ సభ్యులకు ఘన సన్మానం



ఊరచెరువు పరిరక్షణ కమిటిని సన్మానిస్తున్న దృశ్యం

**జడ్చర్ల, మార్చి 22 ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు, ఏడో వార్డు పరిధిలో ఉన్న ఊర చెరువు పునరుద్ధరణకు శనివారం శంకుస్థాపన చేయడంతో ఊర చెరువు పరిరక్షణకమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఆదివారం ఊరచెరువు సమీపంలోని పోచమ్మ ఆలయం వద్దపరిరక్షణ కమిటీఅధ్యక్షుడు, కౌన్సిలర్ ఉమా శంకర్ గౌడ్‌తో పాటు కమిటీ సభ్యులకు సన్మానించారు. ఊరచెరువు అభివృద్ధికి అమృత్ 2.0 కేంద్ర ప్రభుత్వ నిధులు, రాష్ట్ర ప్రభుత్వ నిధులు మంజూరైన సందర్భంగా గత 15 ఏళ్లుగా ఉర చెరువు పరిరక్షణ కమిటీ అధ్యక్షుడుగా ఉండి పాత బజార్ ప్రాంత యువకులతో నేడు ఊర చెరువును మినీట్యాంక్ బండ్ అభివృద్ధి చెందుతున్నందుకు పరిరక్షణ కమిటీఅధ్యక్షుడికిసన్మానించారు. కార్యక్రమంలో పిట్టల మురళి, కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి, సుభాన్, శ్రావణ్, జీనురాల సత్యం, జాఫర్, రవితేజ, ఠాగూర్, నరేందర్, రవి, రాధాకృష్ణ, మిట్టు, పరశురాం, పండ్ల కృష్ణయ్య, రషీద్ యువకులు పాల్గొన్నారు.

## జానకిరామ్‌కు ప్రతిభా పురస్కారం



ప్రతిభా పురస్కారాన్ని అందుకుంటున్న డా. జానకి రామ్

**చిన్న చింతకుంట, మార్చి 22 ప్రభాతవార్త :** మండలంలోని బండర్ పల్లి గ్రామానికి చెందిన డా. జానకిరామ్‌కు ప్రతిభ పురస్కారం దక్కింది. శనివారం హైదరాబాద్‌లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో ముదిరాజ్ ప్రగతి భవన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ప్రతిభా పురస్కార అభినందన వేడుకలలో డా. జానకిరామ్ కు విశిష్ట సేవలకు గుర్తింపుగా ప్రతిభా పురస్కారం అందుకున్నారు. తెలంగాణ లెజిస్లేటివ్ కౌన్సిల్ డిప్యూటీ చైర్మన్, ఎమ్మెల్సీ బండ ప్రకాష్, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో ఆపరేటివ్ సొసైటీస్ కార్పోరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ చేతుల మీదుగా ఈ ప్రతిభ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొ॥ ఉమేష్ కుమార్, మాజీ మంత్రి పి.చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## లలితమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**దేవరకద్ర, మార్చి 22 ప్రభాతవార్త:** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆది హనుమంత్‌రెడ్డి తల్లి లలితమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆది హనుమంత్ రెడ్డి నివాసానికి వెళ్లి లలితమ్మ భౌతిక దేహానికి పూలమాలవేసి, నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆది హనుమంత్ రెడ్డి తల్లి మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, ఫరూఖ్ అలీ, ఇనాయత్ అలీ, గౌని రాము, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి భజన పోటీలు ప్రారంభం



**నారాయణపేట, మార్చి 22 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా బిజ్వార్‌లో జిల్లా స్థాయి హరినామ సంకీర్తన భజన పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ధర్మ జాగరణ రాష్ట్ర నిధి ప్రముఖ్ ఏడుదొడ్ల శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించినట్లు నిర్వాహకులు సుధాకర్ రెడ్డి, దోరోళ్ల కృష్ణయ్య, దాసరి రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భజనల ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని, వ్యక్తి సన్మార్గంలో నడిచేందుకు ఇది ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. భజన పరులు హిందుత్వం, హిందూ ధర్మ పరిరక్షణ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి హిందువు ఇంట్లో రామాయణం, మహాభారతం, భగవద్గీత వంటి పవిత్ర గ్రంథాలు ఉండాలని, వాటిని కుటుంబ సభ్యులందరూ చదవడం ద్వారా సమాజ శ్రేయస్సుకు తోడ్పడే పౌరులు తయారవుతారని అన్నారు. ఈ భజన పోటీలు ఈ నెల 26వ తేదీ వరకు కొనసాగనున్నాయని తెలిపారు. ఇప్పటివరకు 40 జట్లు నమోదు చేసుకున్నాయని, ఆసక్తి ఉన్న భజన బృందాలు చివరి తేదీ వరకు నమోదు చేసుకుని పాల్గొనవచ్చని సూచించారు. పోటీల్లో విజేతలైన జట్లకు శ్రీరామనవమి సందర్భంగా శ్రీసీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ప్రథమ నుంచి పంచమ స్థానం వరకు నగదు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొల్లంపల్లి అంజయ్య, ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు నేడుగం రాఘవేంద్ర, చెన్నా రెడ్డి, గ్రామ పెద్దలు చాకలి వెంకటప్ప, వెంకప్పగౌడ్, ఉప్పు ఆంజనేయులు, దాసరి రాజమూరి, దోరోళ్ల రాము, నాగిరెడ్డి, నర్సింహా రెడ్డి, మాదారం రాములు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శామ్యూల్ సేవలు గొప్పవి

### డా. సామెల్‌ను సన్మానించిన కార్పొరేటర్ శ్రీపూజిత



**మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 22 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఎస్ఎస్ హాస్పిటల్ అధినేత, ప్రముఖ వైద్యులు డా. శామ్యూల్ సేవలు చాలా గొప్పవి అని 40వ డివిజన్ కార్పొరేటర్ సిబీ శ్రీపూజిత అన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం ఘనంగా సన్మానం చేశారు. డా. శామ్యూల్‌కు జన్మదిన శుభాకాంక్షలుతెలియజేసి శాలువాలతో సత్కరించారు. కార్పొరేటర్ సీబీ శ్రీపూజిత మాట్లాడుతూ డా. శామ్యూల్ ఉమ్మడి జిల్లాలోనే ప్రముఖవైద్యుడిగా ప్రత్యేక గుర్తింపుపొందారని అన్నారు. గతంలో మహబూబ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ గా ప్రజలకు మెరుగైన సేవలు అందజేశారని కొనియాడారు. డా. శామ్యూల్ కుటుంబం కూడా వైద్యులుగా మహబూబ్ నగర్ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. డా. శామ్యూల్ ఆ ప్రభువు కృపతో నిండు నూరేళ్లు జీవించాలని, ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మీడియా సెల్ కన్వీనర్ సిజే బెనహర్, టీఎస్.భాస్కర్, బి.సన్నీ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాయపల్లిలో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్



**రాజాపూర్, మార్చి 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాయపల్లి గ్రామంలో ఆదివారం గ్రామ సర్పంచ్ కిష్టారం గాయత్రి మల్లేష్ గౌడ్ సిసిరోడ్డు పనులను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ ప్రవీణ్ గౌడ్, సభ్యులు శివకుమార్‌గౌడ్, మల్లేష్, శ్రీనివాసులు, ఆనంద్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్‌గౌడ్, ఉదేశ్‌గౌడ్, శేఖర్, చెన్నయ్య, సాయి, శ్రీశైలం, కారోబార్ నరసింహులు, ఎన్.నర్సింలు పాల్గొన్నారు.

## రైతు ఉత్సవాలకు బయలుదేరిన జిల్లా రైతులు



జెండా ఊపి ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

**గద్వాల మార్చి 22, ప్రభాతవార్త;** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం సిద్దిపేట జిల్లా, నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా నిర్వహిస్తున్న రైతు ఉత్సవాలు కార్యక్రమానికి జిల్లా నుంచి రైతులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం, రైతు భరోసా మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమాలను వీక్షించేందుకు జోగులాంబ గద్వాల జిల్లా నుంచి 150 మంది రైతులను మూడు బస్సులలో తరలి వెళ్లారు. బస్సులను జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. అక్కడి కార్యక్రమాలను వీక్షించేందుకు వ్యవసాయ శాఖ తరపున జిల్లాలోని వివిధ మండలాల్లోనీ 38 రైతు వేదికల వద్ద వీసీ ద్వారా వీక్షించేందుకు ఏర్పాట్లు చేయగా రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని వీక్షించారు. గద్వాల మండలం చెనుగోనుపల్లి గ్రామ రైతు వేదిక వద్ద జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఎంపీడీవోలు తసిల్దారులు, మండల స్పెషల్‌ఆఫీసర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, డిప్యూటీ తహసిల్దార్లు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి బిడ్డకు ఆర్థిక సాయం

- ఎంబిబిఎస్ విద్యార్థినికి రూ.2లక్షల చెక్కును అందజేసిన డిప్యూటీ మేయర్
- ఎంఎస్ఆర్ యెన్నం విద్యా నిధి ఆదర్శంగా ముందుకు : మారేపల్లి సురేందర్‌రెడ్డి



ఎంబిబిఎస్ విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**మహబూబ్‌నగర్‌బ్యూరో, మార్చి 22 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నిర్వహిస్తున్న విద్యానిధిని ఆదర్శంగా తీసుకొని ఆదివారం మహబూబ్ నగర్ పట్టణంలోని 38వ డివిజన్ కి చెందిన బి.వెంకటేశ్వర్లు లావణ్య దంపతుల కూతురు బి.భాగ్య లక్ష్మికి ఉచితంగా ఎంబిబిఎస్ సిట్ సాధించి, 2వ సంవత్సరం చదువుతున్నది. ఈ మేరకు కుటుంబ ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా విద్యార్థినికి కళాశాల ఫీజు, హాస్టల్ ఫీజుల నిమిత్తం 2,10000/ అక్షరాల రెండులక్షల పది వేల రూపాయలు ఆర్థికసాయంగా అందించారు. మహబూబ్‌నగర్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్‌రెడ్డి కూతురు ఎంఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మారేపల్లి మహతిరెడ్డి వారి కుటుంబం సభ్యుల ఆధ్వర్యంలో ఆ అమ్మాయికి చెక్కును అందించారు. ఈ సందర్భంగా మారేపల్లి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన విద్యా నిధి పథకాన్ని ఆదర్శంగా తీసుకొని పేద విద్యార్థులకు విద్యకు సంబంధించి ఆర్థిక సాయం అందించేందుకు నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. ఇందులోభాగంగానే ఎంబిబిఎస్ విద్యార్థినికి ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు.

**ఎమ్మెస్సార్ ఫౌండేషన్ :** ఇకమీదట ఎమ్ఎస్ఆర్ ఫౌండేషన్ పేరుతో మరిన్ని సేవలు విస్తరింపజేయున్నట్లు డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి( ఎమ్మెస్సార్ ) పేర్కొన్నారు. ఇప్పటికే విద్య, వైద్యం పేరుతో ఆయన చేతులుమీదుగా వందలాది మందికి ఆర్థిక సాయం అందించిన సంగతి అందరికీ తెలిసిందే. ఆపద అని ఎమ్మెస్సార్‌ఇంటిని తట్టిన ఏఒక్కరిని ఆయన ఉట్టి చేతులతో పంపరు అనే విషయం హన్వాడ మండల ప్రజలకు బాగా తెలుసు. ఎంఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, మారేపల్లి సురేందర్ రెడ్డి కూతురు మహతిరెడ్డి మాట్లాడుతూ మహబూబ్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా తన సేవలను మరింత విస్తరింపజేయునునట్లు వెల్లడించారు. నిత్యం ఏదో ఒక రూపంలో నాన్నగారు పేదలకు సాయం అందిస్తూ ఉంటారనిఅందులో భాగంగానే బాగా పాపులర్ అయిన ఎంఎస్ఆర్ పేరు మీదే ఫౌండేషన్ పేరుతో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు మహతి రెడ్డి తెలిపారు.

## పేద విద్యార్థుల కోసం పిపిటి ప్రవేశ పరీక్ష : టిఎస్‌యుటిఎఫ్

### పిపిటి విద్యార్థులకు వరం : విజేత వెంకట్ రెడ్డి



పిపిటి పరీక్ష రాస్తున్న విద్యార్థినీ, విద్యార్థులు

**మహబూబ్‌నగర్, మార్చి22 ప్రభాతవార్త:** పీపుల్స్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్, ప్రగతి నగర్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో టిఎస్ యుటిఎఫ్ సహకారం తో 6,7,8 తరగతులలో చేరడానికి ఎ పిటి ప్రవేశ పరీక్షను మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం లోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఆదివారం నిర్వహించారు. ఈ ప్రవేశ పరీక్షను ఉద్దేశించి సైకాలజిస్ట్, విజేత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని, పేద, గ్రామీణ విద్యార్థులకు పిపిటి ప్రవేశపరీక్ష ద్వారా ఉచిత విద్యను అందించడం ఒక వరం లాంటిదని, దీని నిర్వహణ కోసం కృషి చేస్తున్న టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీని హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదవాలని, విజయం అదే సిద్ధిస్తుందని, కష్టే ఫలి అని, తాము చదువులో ముందుంటూ తల్లిదండ్రులకు బాసటగా నిలవాలని అన్నారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కే.రవికుమార్, ప్రధాన కార్యదర్శి ఎన్‌వెంకటేష్ మాట్లాడుతూ నాణ్యమైన, ఉచిత, శాస్త్రీయ విద్య అందించేందుకు ఏర్పాటు చేసిన పీపుల్స్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ 2016 నుండి దశాబ్ద కాలంగా ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థులకుఉచితంగా, నాణ్యమైన విద్యను అందించడానికి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. 6,7,8 వ తరగతులలో చేరబోయే విద్యార్థులకుఈ ప్రవేశపరీక్ష నిర్వహించామని తెలిపారు. పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 5వ తరగతి నుండి పీజీ దాకా ఉచిత విద్యను అందిస్తున్నారని, ఇది నిరుపేదలకు వరం లాంటిదనిఅన్నారు. జిల్లా వ్యాప్తంగా 56 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు. ప్రవేశ పరీక్ష పత్రాలను టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కే రవికుమార్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ లు విద్యార్థుల సమక్షంలోసీల్ తీసి ఆవిష్కరించగా, జిల్లా అకాడమీకి సెల్ కన్వీనర్ ఎం. రాములు, జిల్లా కార్యదర్శులు ఎం వేణుగోపాల్, జీ.జయంతి, ఎంశ్రీనివాస్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహణలో పాలుపంచుకున్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ వాలంటీర్స్ సమత, ప్రియాంక పర్యవేక్షకులుగా పాల్గొన్నారు.

## పెబ్బేరు సంత స్థలంపై ఈగ వాల్కనివ్వం

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించింది అని సూచిస్తూ ప్రభుత్వా పరమైన ప్రొసీడింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ క్రమంలో గత 30,40 సంవత్సరాలుగా ఎంతో ప్రశాంతంగా కొనసాగిన పెబ్బేరు సంత 2014 వరకు ఎంతో ప్రశాంతంగా కొనసాగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 100 సంవత్సరాలుగా ప్రశాంతంగా ఉన్న ఆ సంతస్థలం ఈ గంజాయి మొక్కకు ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ పదవి రాగానే వివాదాస్పదంగా మార్చారని ఆయన పేర్కొన్నారు. ఈయన అధికారంలో ఉన్న సమయంలోనే విభాగంగా మారిందని ఆయన విమర్శించారు. ఈ విషయాలన్నీ పెబ్బేరు ప్రజలకు తెలుసునని ఆయన అన్నారు. ఆలయ పూజారుల అడ్వకేటునైన నేనే ఈ సమస్యను పరిష్కరిస్తానని 12 నుంచి 15 ఎకరాలలో సంతకు సరిపోతుందని మిగతాది పూజారుల పేరు మీద చేద్దామని ఒక ప్లాన్ ప్రకారంగా ఆస్థలాన్ని దొబ్బేసేందుకు వ్యూహాలు రచించారన్నారు. ఈ క్రమంలో గిఫ్ట్ డిడి కింద రిజిస్ట్రేషన్ చేసేది ఉంటే అది పెబ్బేరు మున్సిపల్ పేరున చేయాల్సి ఉంటుంది కానీ ఆయన అలా చేయలేదు, మళ్లీ నేనే గెలుస్తానని, అప్పుడు ఈ స్థలాన్ని దొబ్బియొచ్చని పెబ్బేరు ఎమ్మార్వోపై రిజిస్ట్రేషన్ చేయించారు అని ఆరోపించారు. ఈ క్రమంలో పూజారులకు గిఫ్ట్ డిడి కింద మండల పరిధిలో ఎక్కడైనా దానికి సరితూగే స్థలాన్ని సూచించాలన్నదే దాని ఉద్దేశం అన్నారు. అయితే అప్పటికే పదవిలో ఉన్న ఆయన ఏడు నెలలు తన పదవీకాలం ఉన్న రాష్ట్రంలోనే నెంబర్ ఫోర్ అనీ చెప్పుకునే తనకి వారికి ఆల్టర్నేట్ ల్యాండ్ చూయించేందుకు సమయం లేకపోవడం విడ్డూరం అన్నారు. అట్లా చెయ్యకపోగా కలెక్టర్ స్థాయి ఉన్నతాధికారులపై పెత్తనం చేలాయించి ఆపించిందే కాక రాత్రికి రాత్రి కలెక్టర్ ట్రాన్స్ఫర్ చేసిన ఘనత ఈ ప్రబుద్ధుడిదని ఆయన ఎద్దేవా చేశారు. తమకు అనుకూలంగా ఉన్న అధికారులకు అడిషనల్ కలెక్టర్ గా పదవులను కట్టబెట్టి వీరు స్థలానికి సంబంధించిన ప్రొసిడికులు పొందారని, అందుకు సంబంధించిన ఎ విడెన్సులన్నీ తన దగ్గర ఉన్నాయని ఎమ్మెల్యే చెప్పారు. ఎన్నికల సమయంలో తాము చెప్పిన మాటకు ఇప్పటికీ కట్టుబడి ఉన్నామని, సంత స్థలానికి సంబంధించి 30 సంవత్సరాల నుంచి దేవదాయ శాఖ కోర్టును ఆశ్రయించిందని ఇంకా దేవదాయ శాఖకు మధ్యల ఇందుకు సంబంధించిన సమస్య కొనసాగుతూనే ఉందని ఆయన అన్నారు. సంత స్థలాన్ని కాపాడుకుంటామని చెప్పి నేటికీ అందులో ఎవరి చేయి పెట్టకుండా చూసిన ఘనత తమదేనని ఎమ్మెల్యే అన్నారు. పూజారుల తరపున న్యాయవాదివి నువ్వే కదా పూజారులకు దక్కింది అని కోర్టు చెప్పిందని, చెబు తున్నారు కదా మరి మీరు పొజిషన్లకు ఎందుకు పోతలేరో చెప్పాలని ఎమ్మెల్యే ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాత 2024 లో సంతస్థలం సంత కెటాయించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి లెటర్ రాశారని ఇందుకు సంబంధించి రెవెన్యూ శాఖ మంత్రి కూడా జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసి ఉన్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ క్రమంలో పొజిషన్ను పూజారులే ఉంటే దేవదాయ శాఖతో మాట్లాడి ఇందుకు సంబంధించిన సమస్యను పరిష్కరించేలా చూడాలని కలెక్టర్లను ఆదేశించినట్లు ఆయన చెప్పారు. ఇదిలా నడుస్తుండగానే ఎమ్మెల్యేగా తానే పూజార్ల వద్దకు వెళ్లి సమస్య పరిష్కారానికి ప్రయత్నిద్దామని వెళ్లే క్రమంలోఈ పాలకాడి పిల్లి ఆయన పూజారి తరుపు అడ్వకేట్ ఎమ్మెల్యేకు సహకరించొద్దని, మెసేజ్లు పెట్టిన దరిద్రుడు సంతపై మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. మెసేజ్లు పెట్టలేదని తడి బట్టలతో వేణుగోపాల స్వామిగుడిలోకి వచ్చి ప్రమాణం చేయాలని నేనైనా వస్తానని ఎమ్మెల్యే సవాలు విసిరారు. ఇది జరిగిన ఆరు నెలల తర్వాత స్థల ఓనర్లమని ఎవరైతే చెబుతున్నారో వారు మాకు ఈ15 ఎకరాలకు బదులుగా హైదరాబాద్ పట్టణ శివారులో ఎక్కడైనా స్థలం కేటాయించమని కోరుతూ లెటర్ రాశారని ఎమ్మెల్యే చెప్పారు. మరి వారి తరఫున వకాలత్ పుచ్చుకున్న అడ్వకేట్ నువ్వే కదా మరి లెటర్ ఎందుకు రాయాల్సి వచ్చిందని ఎమ్మెల్యే ప్రశ్నించారు. వారు రాసిన లెటర్ ఆధారంగానే దాన్ని బేస్ చేసుకుని నేను నాలెటర్ ఐడిపై అదే విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుపోయినట్టు ఎమ్మెల్యే చెప్పారు. దాంతో ప్రస్తుతం ఉన్న కలెక్టర్ పెబ్బేరు పరిధిలో ఎక్కడైనా స్థలం చూసి గిఫ్ట్‌డిడికి తగ్గట్టుగా ల్యాండ్ కేటాయించడానికి చూస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. మిగతా స్థలానికి సంబంధించిన విలువ 22 కోట్ల రూపాయలను ప్రభుత్వం తరఫున వస్తే అది ఎవరికీ ఇవ్వాలని మరో సందిగ్గం నెలకొన్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. కోర్టులో ఉన్న వ్యాజ్యం పరిష్కారమైన నాడు ఎవరికి స్థలం వస్తే వారికి అమోంట్ అందజేద్దామని చెప్పినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, టీపీసీసీ జర్నల్ సెక్రెటరీ నందిమల్ల యాదయ్య, తిరుపతయ్య, పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీని చాటుకున్న హోటల్ కుమ్మరి ఎల్లస్వామి



దేవమ్మకు డబ్బులు అందజేస్తున్న ఎల్లస్వామి

**శ్రీరంగాపూర్, మార్చి 22 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండలంలోని వెంకటపురం గ్రామంలో కుమ్మరి ఎల్ల స్వామి హోటల్ దగ్గర చిన్న దగడ దేవమ్మ మిర్చీలు తింటూ తన దగ్గర ఉన్న రూ. 13 వేలను అక్కడే పెట్టి మరచి తన ఇంటికి పోయిన తర్వాత తన దగ్గర ఉన్న డబ్బులను చూసుకోవడం జరిగింది. మళ్లీ తిరిగి హోటల్ దగ్గరికి వచ్చి అడగగా కుమ్మరి ఎల్ల స్వామి దేవమ్మ వదిలి వెళ్ళిన డబ్బులను తన దగ్గర ఉంచుకొని తిరిగి ఆమెకు గ్రామ పెద్దలు ఉపసర్పంచ్ సామేలు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్, ఆనందు, జానకి రాముడు, దశరథం పెద్దల సమక్షంలో ఆమె డబ్బులను తిరిగి ఇవ్వడం జరిగింది. మానవతా దృక్పథంతో ఆలోచించి తన డబ్బులను తనకు తిరిగి ఇచ్చినందుకు దేవమ్మ హోటల్ కుమ్మరి ఎల్ల స్వామికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.



శ్రీ వీరప్పయ్యస్వామి ఆలయం

## నేటి నుంచి ఈశ్వర వీరప్ప స్వామి 97వ మహోత్సవాలు

**దేవరకద్ర, మార్చి 22 ప్రభాతవార్త :** దేవరకద్ర పట్టణ ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ శ్రీ ఈశ్వర వీరప్ప స్వామి సప్తహ 97 మహోత్సవాలు నేడుసోమవారం నుంచి నిర్వహిస్తున్నట్లు దేవస్థాన చైర్మన్ బీసు నరసింహారెడ్డి, ఆలయ పూజారి నాగరాజు, నాగ భూషణ్ తెలిపారు. స్వామి వారిని పురస్కరించుకుని ప్రతి ఏడాది ఆలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. దీంతో నేటి రాత్రి నుంచి 7 రోజులపాటు దేవస్థానంలో అఖండ భజన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగానిర్వహించనున్నారు. అదేవిధంగా 28 శనివారం తెలవరు జామున నాలుగు గంటలకు ప్రబోత్సవము, 29న స్వామి వారి రథోత్సవము, 30న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పట్టణ పూర్వవీధుల గుండా స్వామివారి ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం అమృత స్థానము తదితర పూజా కార్యక్రమలు నిర్వహించిన తర్వాత ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్, పూజారులు తెలిపారు.

## వృద్ధులకు, రోగులకు అన్నదానం



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**వెల్దండ, మార్చి 22 ప్రభాతవార్త:** సామాజిక సేవా కార్యక్రమంలో విభిన్నమైన రీతిలో ముందుకు సాగుతున్న లయన్స్ క్లబ్ కల్వకుర్తిలో మరో సేవా కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించింది. మండు వేసవిలో వృద్ధులు ఆకలికి ఇబ్బంది పడకుండా ఉండాలనే సంకల్పంతో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయి మందిర్ ఆవరణలో వృద్ధులకు, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు అండగాఉండేందుకు వచ్చే బంధువులకు అన్నప్రసాదాన్ని అందించారు. 200 మందికి అన్నదానం చేశారు. క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ కల్మిచర్ల రమేష్ చిన్న కుమారుడు సాయి తేజ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు చిగుల్లపల్లి శ్రీధర్, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ గుబ్బా కిషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

**వెల్దండ, మార్చి 22 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో రూ.3.50లక్షతో ఎన్ఆర్ఈజీఎస్ క్రింద సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ కేశమల్ల అనుష కృష్ణ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కేశమల్ల అనుష కృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామాన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రసాద్ చారి, కాటిక అంజయ్య, శ్రీధర్ గౌడ్, మల్లేష్ యాదవ్, రమేష్, నిరంజన్, మమత, అనిల్ కుమార్, తిరుపతినాయక్, లలిత మల్లయ్య, రజినీ పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి భూమి పూజ



**వెల్దండ, మార్చి 22 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని శివుని గుట్టపై గల శివాలయం సమీపంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణదాత గంగాపురం గణేష్ మసిగుండ్ల వెంకటేష్ తో కలిసి ఆదివారం భూమి పూజ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పురాతన శివుని గుట్ట శివాలయా అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని అన్నారు. కార్యక్రమంలో శేఖర్, మట్ట శేఖర్ గౌడ్, సంపంగి రామస్వామి, శంకరయ్య ఉన్నారు.

## బడ్జెట్ కేటాయింపుల్లో పాలమూరు ప్రాజెక్టులపై సీఎం వివక్ష

(మొదటి పేజీ తరువాయి)

తిరోగమనంలోకి నెట్టేశారు అని మండిపడ్డారు. ప్రభుత్వం కేవలం కాగితపు లెక్కలతో కాలక్షేపం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ బిఎస్ కేశవ్, జి.రాఘవేంద్ర రెడ్డి, సూర్యగౌడ్, పటేల్ జనార్దన్ రెడ్డి, కౌన్సిలర్లు, చంటన్న, గువ్వల గోపాల్, జగదీష్, చిత్తారి కిరణ్, భాస్కర్, రాము, నరసింహులు, కోడిగుడ్ల అప్సర్, రాజు, రఘు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**జడ్చర్ల, మార్చి22 ప్రభాతవార్త:** జడ్చర్ల మండలం మల్లె బోయిన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఎంపీ డీకే అరుణమ్మ నిధుల ద్వారా గ్రామంలో సీసీ రోడ్డు మంజూరైంది. ఆదివారం బిజెపి సర్పంచ్ చికూరి శేఖర్ ముదిరాజ్, ఉప సర్పంచ్ శేఖర్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది. గ్రామ ప్రజలు పూజా కార్యక్రమంలో పాల్గొని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి మండల అధ్యక్షులు యాట రామకృష్ణ ముదిరాజ్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు నాగసాల శ్రీనివాస్‌రెడ్డి, గిరిజన మోర్చామండల అధ్యక్షులు మోహన్ నాయక్, బిజెపికార్యదర్శి జగదీశ్వర్, మురళినాయక్, బిజెపి వార్డ్ మెంబర్‌లు, గ్రామనాయకులు, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు పాల్గొన్నారు.



# నేడు ఖాతాల్లోకి రైతు భరోసా

- ◆ యాసంగి సీజన్‌కు మొదటి విడత నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- ◆ ఎకరాకు రూ.6 వేల చొప్పున జమ
- ◆ మహబూబ్‌నగర్ జిల్లాలోని 2 లక్షల 15 వేల 923 మంది రైతులు





**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 22 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నేడు రైతు భరోసా నిధులను విడుదల చేయనుంది. రాష్ట్ర వ్యాప్తంగా73లక్షల మంది రైతులకు ఈ పెట్టుబడి సాయం అందనుండగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనూ తొలి విడతగా ఎకరం లోపు ఉన్న రైతుల ఖాతాల్లో సోమవారం నిధులు జమ కానున్నాయి. మంగళవారం రెండు ఎకరాలు బుధవారం 3ఎకరాల రైతులకు కథలు డబ్బులు జమ చేయనున్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా నర్మెటలో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి.. ఇదే వేదికగా నూనెగింజలు, పప్పుధాన్యాల వంటి ఇతర పంటలకు బోనస్ ప్రకటించే అవకాశం ఉందని తెలపడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాగర్ కర్నూలు జిల్లాలో 3,41,072 మంది రైతులు ఉన్నారు. ఎకరా లోపు 3,14,946 మంది ఉన్నారు. సోమవారం రూ.298.66 కోట్లు (సుమారుగా) జిల్లాలోని రైతుల ఖాతాలో జమ కానున్నాయి.

**48 రైతు వేదికలో సీఎం ప్రసంగం వీక్షణ..**



ప్రసంగిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

మహబూబ్‌నగర్ జిల్లాలో 48రైతు వేదికల్లో రైతు భరోసా నిధులు విడుదల కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వి.సి.యూనిట్ ద్వారా రైతులు వీక్షించారు. రాజాపూర్ మండలంలో రంగారెడ్డి గూడ గ్రామంలో రైతు వేదిక నుండి జిల్లా వ్యవసాయ అధికారి బొవోల్ల వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని రూ.2 లక్షల 15 వేల 923 మంది రైతులకు ఎకరానికి రూ.6 వేల చొప్పున మొదటి విడతగా వారి ఖాతాల్లో సోమవారం జమ కానున్నట్లు వెల్లడించారు. రైతులు పెట్టుబడి సాయం గా రైతు భరోసా నిధులు సద్వినియోగం చేసుకుని యాసంగి పంటలను వ్యవసాయ,ఉద్యానశాఖ అది ,కారుల సలహాలు,సూచనలు పాటించి లాభదాయకం వ్యవసాయం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి దీపిక, రంగారెడ్డిగూడెం సర్పంచ్ కాటేపాగ రేవతి ఆనంద్, గుండ్ల పొట్లపల్లి సర్పంచ్ మడమోని మాసయ్య, అగ్రహారం పొట్లపల్లి సర్పంచ్ ఆలోనిపల్లి అనిత సత్యనారాయణ, ఖానాపూర్ సర్పంచ్ పూజారి శేఖర్, వివిధ గ్రామాల వార్డు సభ్యులు రైతులు వెంకటయ్య,యాదయ్య, అంతయ్య, ఆంజనేయులు, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.



సీఎం ప్రసంగాన్ని వీక్షిస్తున్న డిఏఓ వెంకటేష్, రైతులు

**నారాయణ పేట, మార్చి 22 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లాలో రైతులకు నేడు రైతు భరోసా నిధులు జమ కానున్నాయి. జిల్లాలో మొత్తం 1,79,154 మంది రైతుల ఖాతాల్లో ఈ నిధులు జమ చేయనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ తెలిపారు. ఇంకా సుమారు 3,000 మంది రైతులు తమ బ్యాంక్ ఖాతా నంబర్లు ఇవ్వకపోవడంతో వారి చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. సంబంధిత రైతులు వెంటనే వివరాలు సమర్పించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా రైతులకు దాదాపు ..70 కోట్ల వరకు నిధులు జమ అయ్యే అవకాశం ఉందని తెలిపారు రైతులుతమ ఖాతాలను పరిశీలించుకుని, ఎలాంటి సమస్యలు ఉంటే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని జాన్ సుధాకర్ కోరారు.

## గ్రామపంచాయతీకి పరిమితమైన సర్పంచులు

**మండల స్థాయిలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని సర్పంచ్‌ల ఆవేదన**



**గ్రామపంచాయతీ కార్యాలయానికి పరిమితమయ్యాం: మెడసాని శ్రీలత విజేందర్‌రెడ్డి, సర్పంచు పెనిమిళ్ళ గ్రామం.**

**ఉప్పునుంతల, మార్చి 22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ఎన్ని కల ప్రధానాధికారి వారు సంయుక్తంగా నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు గెలిచి నెలలు గడుస్తున్న మండల స్థాయిలో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని మండలం లోని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ వరకే పరి మితం కావడంతో తమకు మండల అధికారులను పరిచయం చేసుకోవ డానికి కొంత మెరుగవుతుందని ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని మండల స్థాయిలో సర్పంచులు, మండలంలో పనిచేస్తున్న మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సెమినారు నిర్వహిస్తే తమకు కొంత అవగాహన వస్తుందని, జిల్లాస్థాయిలో శిక్షణ ఇచ్చినప్పటికీ మండల స్థాయిలో అధికారులు ఎవరెవరు అని తమకు తెలియడం లేదని కొంత మంది సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల ప్రజా పరిషత్ పాలకమండలి ఉంటే మండల స్థాయిలోజరిగే మండల సర్వసభ్య సమావేశంలో అధికారులుపరిచయంకావడం జరుగుతుందని,ప్రస్తుతంమండల స్థాయిలో పాలకమండలి లేకపోవడంతో అధికారులకు, సర్పంచులకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. గ్రామ సర్పంచుగా గెలుపొందిన గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉన్న సిబ్బందితో పరిచయం తప్ప మండల స్థాయి అధికారులతో ఎవరితో ఇప్పటికీ పూర్తిస్థాయిలోపరిచయంకాలేదని గ్రామ సర్పంచులు ఏకరువు పెట్టుకుంటున్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకొని మండలస్థాయిలో సర్పంచ్‌లకు,మండల స్థాయిఅధికారులకు ప్రత్యేక సమావేశంఏర్పాటు చేసి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



మండల స్థాయిలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తే అవగాహన వస్తుంది: చింతగాళ్ళ శ్రీనివాసులు సర్పంచు ఉప్పునుంతల



సర్పంచులకు, అధికారులకు పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేస్తే మంచిది: చింతోజు వెంకటేష్, సర్పంచు, వెల్టూర్



సర్పంచిగా గెలిచాను కానీ నేను తండాకే పరిమితమయ్యాను, నాకు అధికారులు ఎవ్వరూ తెలియదు: కేతావత్ చిట్టి సర్పంచు, ఈరట్వాన్‌పల్లి

## 26 నుంచి శ్రీరామనవమి వేడుకలు



**ఉప్పునుంతల, మార్చి 22 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతల శ్రీ కేదారేశ్వర చెన్నకేశవ స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాలు ఈనెల 26 గురువారం నుంచి శ్రీరామనవమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్‌చింత గాళ్ళ శ్రీనివాసులు తెలిపారు. ఈనెల 26న గురువారం సాయంత్రం 6 గంటలకు ఎదుర్కోలు,27న శుక్రవారం ఉదయం 11 గంటలకు శ్రీసీతారామ కళ్యాణం, అనంతరం మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ సూరం అరుణమ్మ నారాయణరెడ్డి ల ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. అదే రోజు సాయంత్రం 4 గంటలకు కోలాటం పోటీలు నిర్వహిస్తున్నట్లు సర్పంచు, ఉత్సాహకమిటి నిర్వాహకులు, గ్రామ సర్పంచ్ చింతగాళ్ళ శ్రీనివాసులు తెలిపారు. కోలాటం పోటిలోగెలుపొందిన విజేతలకు దాత కొత్త హనుమంతు రెడ్డి ఆర్థిక సహకారంతో మొదటి బహుమతి రూ. 25వేలు, ద్వితీయ బహుమతి దేవస్థాన కమిటీ చైర్మన్ కట్ట నారాయణ రెడ్డి రూ.20 వేలు, తృతీయ బహుమతి పాత్కుల రామచంద్రయ్య రూ. 15 వేలు, దీంతో పాటు పాల్గొన్న అన్ని జట్లకు ప్రోత్సాహక బహుమతి రూ.3 వేలు కమిటీ వారు అందజేయనున్నట్లు వారు తెలిపారు. 28న శనివారం వేకువజామున 5గంటలకురథోత్సవం (తేరు) కార్యక్రమం ఉంటుందని వివరించారు. అనంతరం ఉదయం 9గంటలకు ట్రాక్టర్ రివర్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.7,500 లు, ద్వితీయ బహుమతి రూ.5 వేలు, తృతీయ బహుమతి రూ.3వేలు మంజునాథ్ ట్రాక్టర్స్ అసోసి యేషన్ ఉప్పునుంతల వారి సౌజన్యంతో విజేతలకు నగదు ప్రోత్సాహకం అందజేయనున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు హాజరైన భక్త జనులకు ఎడ్ల నరేష్ యాదవ్ పద్మావతి ఇండస్ట్రీస్ లత్తిపూర్ వారి సౌజన్యంతో అన్నదాన కార్యక్రమంఉంటుందని పేర్కొన్నారు. 28న మధ్యాహ్నం 3గంటల నుంచి భజన పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. భజన పోటీల్లో గెలుపొందిన విజేతలకు స్వర్గీయ నామని భాగ్యమ్మజ్ఞాపకార్థం ఆమె తనయులు నామని రామచంద్రయ్య, నామని రాంగోపాల్ సౌజన్యంతో మొదటి బహుమతి రూ.15 వేలు, ద్వితీయ బహుమతి రూ.10 వేలు, తృతీయ బహుమతి 5వేలు విజేతలకు నగదు ప్రోత్సాహకం అందజేయనున్నట్లు వారు తెలిపారు. అదే రోజు సాయంత్రం చిడుతల భజన పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి రూ.20 వేలు సూరం వెంకట్ రెడ్డి ( విశ్రాంత ఉపాధ్యాయులు),ద్వితీయ బహుమతి రూ.15 వేలు శ్రీరామ తాపీ మేస్త్రీ సంఘం ఉప్పునుంతల వారిచే అందజేత, తృతీయ బహుమతి రూ.10వేలు మేకల రామచంద్రయ్య (మేస్త్రీ) అందజేత. 29 న ఆదివారం ఉదయం 10 గంటలకు అంతరాష్ట్ర స్థాయిలో వృషభ రాజులచే బండ లాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లువారు తెలిపారు. ఈ పోటిలో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి దాత మాజీ సర్పంచ్ కట్ట సరితానంత రెడ్డి రూ.80 వేలు అందజేయగా, ద్వితీయ బహుమతి మదనాగుల మహేందర్ (పిరట్వాన్‌పల్లి)రూ.60 వేలు,తృతీయ బహుమతి బాలుఎలక్ట్రానిక్ పుట్ వేరు ప్రొప్రైటర్ బొల్లె బాలయ్యచే రూ.40 వేలు అందజేత,నాలుగో బహుమతి కట్ట జనార్దన్ రెడ్డి (తూర్పు)చే రూ.30 వేలు అందజేత, ఐదో బహుమతి తాండ్ర మల్లేష్‌చే రూ.20 వేలుఅందజేయనున్నట్లు వారుపేర్కొన్నారు. అంతరాష్ట్ర వృషభ రాజుల బండలాగుడు పోటీలను తిలకించేందుకు వచ్చిన వారికి చీమర్లవారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో అన్న దాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సర్పంచు చింత గాళ్ళ శ్రీనివాసులు, నిర్వాహకులు తెలిపారు. అదేరోజు సాయంత్రం 4 గంటలకు ముగింపు సమావేశం,విజేతలకుబహుమతులు ప్రదానం అందజేయడం జరుగు తుందని సర్పంచు,కమిటీ నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి మంత్రిజూపల్లి కృష్ణారావు, టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్‌కర్నూల్‌జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, జిల్లా ఉపాధ్య క్షుడు ,మాజీ సర్పంచ్ కట్ట సరితానంత రెడ్డి, మాజీ ఎంపీపీ తిప్పర్తిఅరుణనరసింహారెడ్డి, కొత్తపెద్ద జంగిరెడ్డిలు హాజరవుతు న్నట్లు వారు పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలు, క్రీడలు ముగిసేంత వరకు ప్రజలకు దాహార్తినీ తీర్చడానికి తాగునీరు సరఫరా ఉప్పు నుంతల శ్రీఆంజనేయ వాటర్ కూలింగ్ వాటర్ ప్రొ॥ మడ్డి తిరుపతయ్యగౌడ్‌అందజేయనున్నట్లువారు తెలిపారు. బ్రహ్మోత్స వాలు, క్రీడలు ముగిసిన వెంటనే క్రీడా ప్రాంగణాన్ని పరిశుభ్రం చేయడానికి తాండ్ర శివయ్యపూర్తి చేయనున్నట్లు వివరించారు.

## పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్



హాజరైన నాయకులు



మాట్లాడుతున్న వక్తలు

**నారాయణపేట, మార్చి 22 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ 2026జిల్లా కార్యశాల జిల్లాఅధ్యక్షుడు సత్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా విద్యా సాగర్ రెడ్డి,సోల్కర్ హాజరై పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారంపై నాయకులకు మార్గనిర్దేశం చేశారు. అలాగే బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ, రాష్ట్ర నాయకులు రతంగ్ పాండు రెడ్డి, బీజేపీ నారాయణపేట జిల్లా ఇంచార్జ్ బొక్క బలరెడ్డి, కొడంగల్ నాయకులు పూనమ్ చంద్ లాహోటి, బంటు రమేష్, బీజేపీ పేట మున్సిపల్ చైర్మన్ కొండ శ్వేత, వైస్ చైర్మన్ మంజుల రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యశాలలో జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, సర్పంచులు, వార్డ్ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 24న శ్రీకృష్ణరాయబారం నాటక ప్రదర్శన

**చిన్నంబావి, మార్చి 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామంలో ఈనెల 24 న శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట ధ్వజ స్తంభ స్థాపన సందర్భంగా శ్రీ తిరుమనాద స్వామి నాటక మండలి పెద్ద దగడ వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణరాయబారంనాటక ప్రదర్శనను ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు సత్తూరి పద్మ గౌడ్, యుగంధర్, బిచ్చన్న తదితరులు తెలిపారు. మంగళవారం రాత్రి నిర్వహించే నాటక ప్రదర్శనను తిలకించడానికి తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ లోని అభిమానులు విచ్చేస్తున్నారని ఈ ప్రదర్శనను కాలశ్రీనివాసులు మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని అభిమానులు విజయవంతం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగయ్య, శంకర్, వెంకటేష్, బిచ్చన్న, బాలస్వామి, మహేష్, యుగంధర్, నాగోజి తదితరులు ప్రదర్శన కొనసాగిస్తారని ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పర్యటన



**జడ్చర్ల,మార్చి 22 ప్రభాతవార్త :** జడ్చర్ల నియోజకవర్గంలో మాజీ మంత్రి బిఆర్ఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు డా. సి.లక్ష్మారెడ్డి సోమవారం పలు కార్యక్రమాలు పాల్గొననున్నారు. ఉదయం 7:00 గం.లకు జడ్చర్ల నుంచి మాజీ మంత్రి ఆవంచకు చేరుకొని గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం వేంకటేశ్వర ఆలయంలో కల్యాణ మహోత్సవంలో పాల్గొని జడ్చర్ల పట్టణ కేంద్రంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ కళాభవన్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడతారు. మున్సిపల్ వైస్ చైర్పర్సన్,పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు అందరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు పిట్టల మురళి ఒక ప్రకటనలో కోరారు.

## మహబూబ్‌నగర్‌లో హ్యాపీ సండేస్..

**ఉత్సాహంగా గడిపిన పట్టణ ప్రజలు, ఆడి పాడిన చిన్నారులు, పెద్దలు**

**మహబూబ్‌నగర్,మార్చి22 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ హ్యాపీ సండే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం మహబూబ్‌నగర్ స్టేడియం కమాన్, కొత్త బస్టాండ్ ప్రధాన కూడలిలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు మ్యూజిక్ షో యోగ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి ఆదివారం పట్టణ ప్రజల్లో ఉత్సాహాన్ని నింపి ఆహ్లాదాన్ని ఆనందాన్ని పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రామాంజునుల రెడ్డి తెలిపారు.




చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు






అక్రమంగా దోచేసి నిల్వ ఉంచిన ఇసుక డంపులు

## కురుమూర్తిరాయ.. ఇదేందయ్యా..!

- ■ దేవరకద్ర నియోజకవర్గంలో చెలరేగిపోతున్న ఇసుక మాఫియా..
- ■ అధికార పార్టీ అండతోనే ఇసుక దోపిడి ?
- ■ ప్రేక్షక పాత్ర వహిస్తున్న పోలీసులు, అధికారులు.. అసలు సూత్రధారులు ఎవరు..?



**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 22 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం చిన్నచింతకుంట మండలంలోఇసుక అక్రమరవాణా పేట్రే గిపోతున్నది. దర్జాగా పట్టపగలే కురుమూర్తి ఊక చెట్టు వాగులో అక్రమఇసుక తవ్వకాలుజరుగుతున్న అధికార యంత్రాంగం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నది. ఆలయపనుల నిమిత్తంఇసుక రవాణా పేరుతో అక్రమంగా దోచేసి డంపులు చేస్తున్నారు. అక్రమ ఇసుక రవాణా వెనుక అసలు సూత్రధారులు ఎవరు అంటూ సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

**ఎమ్మెల్యే సొంత మండలంలో..**

మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే సొంత మండలం సీసీ కుంటలోని కురుమూర్తి శివారు ఊకచెట్టు వాగు నుండి అక్రమంగా ఇసుకతవ్వకం జరుగుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఎలాంటి అనుమతులు లేకుండా నేరుగా ఇసుక డంపింగ్ చేస్తున్న దృశ్యాలు తను సోషల్ మీడియా గ్రూపుల్లో చెక్కర్లు కొట్టడంతో ఇటు అధికారులు అటు నిర్వాహకులు ఏం చేయాలో తోచని పరిస్థితి నెలకొన్నది. సుమారు 200 ట్రాక్టర్ల వరకు ఇసుక డంపింగ్ చేసినట్లు సమాచారం. పెద్ద మొత్తంలో ఇసుక డంపు చేసిన ఇటు పోలీసు అటు రెవెన్యూ యంత్రాంగం ప్రేక్షక పాత్ర వహిస్తుండడం మరింత విమర్శలకుదారితీస్తున్నది. కురుమూర్తి ఆలయానికి..కురుమూర్తిఆలయ డ్రైనేజీ నిర్మాణానికి రూ.25 లక్షలు మంజూరు అయ్యాయి. దీంతో డ్రైనేజీ పనుల పేరుతో ఇసుక అక్రమంగా తరలిస్తున్నట్లు తెలుస్తున్నది. ఇలాంటి అనుమతి లేకుండా పెద్ద ఎత్తున ఇసుక డబ్బులు చేసిన ఆధారాలు ఉన్న అధికారులుతమకేమీ పట్టనట్టువ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెవెన్యూ పోలీసుఅధికారులకు అంతా తెలిసిన చర్యలు తీసుకోకపోవడం వెనక ఉన్న మతలబు ఏంటి అని బహిరంగంగానే చర్చిస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం కదిలి ఇసుక అక్రమార్కులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చూడాలని కోరుతున్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

◆ ఆత్మకూర్ ఎస్సై జయన్న



తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

**ఆత్మకూరు, మార్చి 22 ప్రభాతవార్త:** ఆత్మకూరు మండల కేంద్రంలోని జూరాల జంక్షన్ వద్ద ఆదివారం ఆత్మకూరు ఎస్సై జయన్న ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా అనుమతి పత్రాలు లేకుండా, ఓవర్ లోడ్‌తో తరలిస్తున్న ఆటోలను ఆపి పరిశీలించారు. ముఖ్యంగా మట్టి, ఇసుక రవాణా చేసే వాహనాలు తప్పనిసరిగా సంబంధిత అనుమతులు చూపించాల్సిందిగా ఎస్సై సూచించారు. ఎస్సై జయన్న మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు శిక్షల కోసం కాదు. మీ ప్రాణాలు, మీ కుటుంబ భవిష్యత్తు కోసం"ప్రతి ఒక్క వాహనదారు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా తమ ప్రాణాలను మాత్రమే కాదు, ఇతరుల ప్రాణాలను కూడా కాపాడగలరని, వాహనం నడపడం ఒక బాధ్యత అని గుర్తుంచుకుని, నిరక్ష్యం చేయకుండా జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని సూచించారు. చిన్న పొరపాటు కూడా పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని హెచ్చరించారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం వంటి చిన్న జాగ్రత్తలు ప్రమాద సమయంలో ప్రాణాలను రక్షిస్తాయి డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ వంటి పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలి మద్యం సేవించి వాహనం నడపడం,అతివేగం, ఓవర్‌లోడ్ ప్రయాణం చేయడంప్రమాదకరం చిన్నారులకు వాహనాలు ఇవ్వడం తల్లిదండ్రుల నిరక్ష్యంగా మారిప్రమాదాలకు కారణమవుతుందిఒక్క క్షణం నిరక్ష్యం జీవితాంతం పశ్చాత్తాపానికి కారణమవుతుంది. కాబట్టి జాగ్రత్తగా డ్రైవ్ చేయండని సూచించారు. పోలీసులు కేవలంచలానాలు వేయడం కోసమే కాకుండా ప్రజల ప్రాణాలను రక్షించేందుకు పనిచేస్తున్నారని, అందుకే ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా నియమాలు పాటించాలని కోరారు. మీభద్రత మీచేతుల్లోనే ఉంది..బాధ్యతాయుత డ్రైవింగ్‌తో సురక్షిత సమాజాన్ని నిర్మిద్దాం" అని ప్రజల భద్రత కోసం ట్రాఫిక్ నియమాలు ప్రతి ఒక్కరూ పాటించడం అవసరమని ఎస్సై జయన్న తెలిపారు.

## చలివేంద్రం, ఉచిత అల్పాహార కేంద్రం ప్రారంభం

**మహబూబ్‌నగర్, మార్చి 22 ప్రభాతవార్త:** వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, శ్రీషిరిడి సాయిబాబా సేవాదళ్ భజన మండలి (పాలమూరు) వారి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. చలివేంద్రం, ఉచిత అల్పాహార కేంద్రాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్‌గౌడ్ ప్రారంభించారు. చలివేంద్రం ఏర్పాటు ఎండలో ప్రయాణించే బాటసారులకు చల్లనితాగునీటి సౌకర్యంకల్పించడం హర్షించదగ్గ విషయమని ఆనంద్‌గౌడ్ అభినందించారు. కార్యక్రమంలో సాయి భక్తులువినోద్,నరేష్,శ్రీనాథ్, రఘు,చంద్రమౌళి, వివేక్,లక్ష్మీ నారాయణ తదితరులు చురుకుగాపాల్గొన్నారు. సేవయే పరమావధి" అనేనమ్మకంతో, ఎండ తీవ్రత అధికంగాఉన్న ఈ సమయంలో ప్రజలకు అండగా నిలిచిన సాయిబాబా సేవాదళ్ సభ్యుల సేవా భావం నిజంగా ప్రశంసనీయం.

